# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 25 నవంబర్ 2022


## ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీ



**పులివెందుల, నవంబరు 24, ప్రభాతవార్త :**

పులివెందుల నుండి హైదరాబాదు, విజయవాడకు ఆర్టీసీ ఏర్పాటు చేసిన వోల్వో ఏసీ డాల్ఫిన్ బస్సు సర్వీసులను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని కడప రోడ్డు సర్కిల్ నందు గురువారం నూతనంగా నడపనున్న వోల్వో డాల్ఫిన్ ఏసీ బస్సులను ఆర్టీసీ ఆర్ఎం గోపాల్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల నుండి ఏసీ బస్సు సర్వీసులు నడిపేందుకు అనుమతి కోరిన వెంటనే ముఖ్యమంత్రి వైఎస్ గన్‌మోహన్‌రెడ్డి రెండు బస్సులను మంజూరు చేశారన్నారు. ఈ బస్సులను నడిపేందుకు 12మంది సిబ్బంది శిక్షణ తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల డిపో మేనేజరు ఉమామహేశ్వరరెడ్డి, డిపో సూపరింటెండెంట్ కుళ్లాయప్ప, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, కౌన్సిలర్లు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్లును గడువు లోపల పూర్తి చేయాలి

### -మార్కెటింగ్ శాఖ కమీషనర్ ప్రద్యుమ్న

**రాయచోటి.నవంబర్ 24 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం రైతులు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్మిస్తున్న మల్టిపర్పస్ ఫెసిలిటి సెంటర్‌లను నిర్దేశించిన గడువులోపల పూర్తి చేయాలని మార్కెటింగ్ శాఖ కమీషనర్ ప్రద్యుమ్న అన్ని జిల్లాల కలెక్టర్‌లను ఆదేశించారు. గురువారం విజయవాడ నుంచి ఆమె వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం మల్టిపర్పస్ ఫెసిలిటి సెంటర్‌ను నిర్మించడం జరుగుతుందన్నారు. ఎంపిఎఫ్ఎస్ నిర్మాణాలను సంబందించి ఎక్కడైనా స్థల సమస్య ఉన్నట్లయితే సంబందిత రెవెన్యూ అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కరించుకోవాలన్నారు. రైతులకు ఎనో న్న ప్రయోనిర్మాణాలున్న ఈగోడౌన్ల నిర్మాణాలలో నిర్లక్ష్యం చూపకుండా నిర్దేశించిన గడువులోపల పూర్తి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ గిరిషా పిఎస్, జెసి తమీమ్ అన్సారియా , పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి గుణశేఖర్ పిళ్లై, మార్కెటింగ్ శాఖ ఏడి త్యాగరాజు, జిల్లా కోఆపరేటివ్ అధికారి గురు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## శివయ్యా! నీ భూములపైనే కన్నేసిన కబ్జాదారులు...

- ★ ఆక్రమణకు గురవుతున్న రూపరాంపేట శివాలయం భూమి
- ★ ఇప్పటికే ఎకరా ఆక్రమించినట్లు సమాచారం
- ★ మాన్యం భూముల రక్షణపై అధికారుల నిర్లక్ష్యం
- ★ అధికారుల తీరుపై భక్తులు మండిపాటు
- ★ బద్వేలులో ఖాళీ భూములు కనపడితే కబ్జా!



రూపరాంపేట శివాలయంలోని శివయ్య

**బద్వేలు, నవంబరు 24 ప్రభాతవార్త :**

భూ కబ్జాలకు బద్వేలు కేరాఫ్‌గా మారిందనడంలో ఎటువంటి సందేహం లేదు. చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములు, స్థలాలు ఖాళీగా కనపడితే కబ్జాలకు పాల్పడే వారు ఇప్పుడు ఏకంగా దేవుని భూములపై కన్నేశారు. ప్రభుత్వ భూములైతే అధికారులు వెంటనే స్పందించడం, చెరువులు, కుంటలైతే సరిపోని వారు ఫిర్యాదు చేయడం జరుగుతుందని భావించిన కబ్జాదారులు మాన్యం భూములను ఎవరూ పట్టించుకోరు కాబట్టి వాటిపై కన్నేసి కొద్ది కొద్దిగా ఆక్రమించుకుంటూ పోతే, అవసరమైతే ఆన్‌లైన్‌లో వారి పేరును నమోదు చేయించుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవనే ఉద్దేశ్యంతో రూపరాంపేట శివాలయం భూములపై కబ్జాదారులు కన్నేసినట్లు సమాచారం. దేవాలయ అభివృద్ధి కోసం ఆనాడు ఎంతో మంది దాతలు భూములు వితరణ చేసి వాటి ద్వారా వచ్చే ఆదాయంతో అభివృద్ధి జరగాలని ఆకాంక్షిస్తే వాటిని కాపాడాల్సిన దేవాదాయ శాఖ అధికారులు, పాలించే పరిపాలకులు నిర్లక్ష్యంగా వదిలేయడం వలన కబ్జాలకు గురవుతున్నాయి. ఏకంగా దేవునికే శఠగోపం పెట్టాలనే ఉద్దేశ్యంతో మాన్యం భూముల ఆక్రమణలపై కన్నేశారు కబ్జాదారులు. దాదాపు 7 ఎకరాలకు పైగా ఉన్న రూపరాంపేట శివాలయం భూముల్లో ఇప్పటికే ఒక ఎకరా ఆక్రమణ జరిగిందని తెలుస్తుంది. విలువైన రూపరాంపేట శివాలయం మాన్యం భూముల రక్షణ కరువైందని పలువురు భక్తులు మండి పడుతున్నారు. మడకలవారిపల్లె సర్వే నెంబర్ 891 లో 3 ఎకరాల 79 సెంట్లు, సర్వే నెంబర్ 107 లో 34 సెంట్లు, సర్వే నెంబర్ 82 లో ఒక ఎకర 78 సెంట్లు, సర్వే నెంబర్ 892/3 లో 2 ఎకరాల 18 సెంట్లు మాన్యం భూములు విలువైనవి కావడంతో గత కొద్ది సంవత్సరాలుగా కొంత మంది కన్నేసి ఆక్రమణకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. శివయ్య అనుగ్రహం కోసం రూపరాంపేట శివాలయంలో పూజలు చేసి భక్తులు అనుగ్రహం పొంది అష్టైశ్వర్యాలు సాధించాలని చూస్తుంటే మన కబ్జాదారులు మాత్రం శివయ్య భూములనే కబ్జా చేసి ఎగనామం పెట్టే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. దేవాదాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ రోజు బద్వేలు పట్టణంలో అనేక దేవాలయాలకు ఉన్న ఎకరాల మాన్యం భూములు పూర్తిగా కబ్జాకు గురవుతున్నాయి. అధికారులు పట్టించుకోకపోగా ఆక్రమించే వారిపై ఎటువంటి చర్యలు చేపట్టకపోగా చూసీ చూడనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే కబ్జాలు అధికమవుతున్నట్లు తెలుస్తుంది. పట్టణంలో 5 కిలోమీటర్ల పరిధిలో ఎటు చూసినా ఎకరా రూ.5 కోట్లు పైగా విలువ చేస్తుంది. రూపరాంపేట శివాలయం భూముల విలువ నేడు కోట్లకు చేరింది. శివాలయం ఆనుకొని ఉన్న కుంట స్థలంలో ఆక్రమణలకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. అలాగే పోరుమామిళ్ళ బైపాస్ రోడ్‌లో విలువైన మాగాని గాలికి వదిలేశారు. అలా వదిలేస్తే పక్క పొలాల వారు ఆక్రమించుకుంటూ వస్తారని భక్తులు మండి పడుతున్నారు. దేవుని భూములకే రక్షణ కరువైతే సామాన్యుని పరిస్థితి ఏమిటని మండి పడుతున్నారు. అధికారులు తూతూ మంత్రంగా చర్యలు తీసుకుంటున్నారే తప్ప కఠిన చర్యలు తీసుకోవడం లేదు. ఒక సెంటు స్థలాన్ని ఆక్రమిస్తేనే మండిపడే అధికారులు ఇలా ఎకరాల కొద్దీ ప్రభుత్వ స్థలాలు, దేవుని మాన్యాలు కబ్జాకు గురవుతుంటే ఏం చేస్తున్నారని శివయ్య భక్తులు ఆగ్రహంతో మండి పడుతున్నారు. భూముల పరిరక్షణ పట్ల చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో దేవునికి ఒక్క సెంటు స్థలం ఉండకపోగా ఉన్న మాన్యాలు కూడా అమ్ముకుంటే వాటి అభివృద్ధి ఎలా సాగుతుందని ప్రశ్నిస్తున్నారు. దాతలు ఇచ్చిన భూములకు రక్షణ కరువైతే పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మాన్యం భూముల రక్షణకై కఠిన చర్యలు తీసుకోకపోతే మిగతా దేవుని మాన్యాల పరిస్థితి కూడా ఇలాగే ఉంటుందని చర్చించుకుంటున్నారు.

## పల్లెల సంపూర్ణ పారిశుద్యమే లక్ష్యంగా పనిచేయండి

### -గ్రామకంఠ సర్వేను వేగవంతం చేయండి

### -ఉపాధి హామీలో లేబర్ మొబిలైజేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టండి

### -వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులను ఆదేశించిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ కోనాశశిధర్

**రాయచోటి.నవంబర్ 24 ప్రభాతవార్త**



జగనన న్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా పల్లెల్లో సంపూర్ణ పారిశుద్యమే లక్ష్యంగా పని చేయాలని రాష్ట్రపంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ కోనశశిధర్ అన్నారు. గురువారం వెలగపూడి సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్‌లు, జేసిలతో జగనన్న స్వచ్ఛ సంకల్పం, వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకంలో భాగంగా గ్రామకంఠ భూములు సర్వే, ఉపాధి హామీ, ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాల పురోగతి తదితర అంశాలపై రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామాభివృద్ధి శాఖ కమీషనర్ కోన శశిదర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపివోల ద్వారా గ్రామాలలో శానిటేషన్ మీద కూడా ప్రత్యేక దృష్టి సారించి స్వచ్ఛ గ్రామాలను తీర్చిదిద్దాలని సూచించారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం ద్వారా ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణను చేపట్టడంతో పాటు ప్లాస్టిక్, పాలిథీన్ వ్యర్థాలను వేరుచేస్తూ గ్రామాలను ఆదర్శవంతంగా నిలిపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి పెట్టి కూలీల సంఖ్యను మరింత పెంచి లక్ష్యాన్ని వంద శాతం పూర్తి చేయాలన్నారు. అలాగే కమ్యునిటీ సానిటరీ కాంప్లెక్స్ లను త్వరగా పూర్తి చేయాలన్నారు. స్వామిత్వ మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. క్లాప్ మిత్రా జీతాలకు సంబందించి త్వరగా బిల్స్ అప్‌లోడ్ చేయాలన్నారు. అత్యంత ప్రాధాన్యత క్రమంలో ప్రభుత్వం నిర్మిస్తున్న శాశ్వత భవన నిర్మాణాలలో స్టేజీల వారిగా ప్రతివాదం తప్పనిసరిగా ప్రగతి ఉండాలన్నారు. ఈ మినీవీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జేసి తమీమ్ అన్సారియా, డిఆర్వో సత్యనారాయణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి జయరాజ్, పంచాయతీరాజ్ ఎస్ఈ సురేష్‌కుమార్, డ్వామా పిడి మద్దిలేటి, డిపివో నాగరాజు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ పివి ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**నిర్దేశించిన గడువులోపల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి**

**-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ**

నవరత్నాలు పేదలందరికి ఇళ్లు పథకంలో భాగంగా జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సమీర్‌శర్మ అన్ని జిల్లాల కలెక్టర్‌లను ఆదేశించారు. గురువారం వెలగపూడి సచివలయం నుంచి జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాల పురోగతి, అనీమియా, గడప గడపకు మన ప్రభుత్వంలో వచ్చిన అర్జీల పరిష్కారం, ఆధార్ స్పెషల్ క్యాంప్, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న లేఔట్‌లలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి పేద సొంతింటి కలను సాకారం చేసేందుకు సంబందిత హౌసింగ్ అధికారులకు చిత్తశుద్దితో పని చేయాలన్నారు. ప్రతి శనివారం హౌసింగ్ డే నిర్వహించి ఆ రోజు అధికారులు జగనన్న లేఔట్‌లు సందర్శించి ఇళ్ల నిర్మాణాలకు సంబందించిన సమస్యలను హౌసంగ్ యాప్ నందు అప్లోడ్ చేయాలన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారం అనీమియా బాధితులకు సక్రమంగా అందేటట్లు అక్కడి సిబ్బందికి సూచించాలన్నారు. ఆధార్ అప్‌డేషన్‌కు స్పెషల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి వ్యక్తి ప్రతి 10 సంవత్సరాలుకు ఒక సారి తమ ఆధార్ అప్‌డేషన్ చేయించుకోవాలని ఆధార్‌అప్‌డేషన్‌కు సంబందించి విరివిగా ప్రత్యేక క్యాంప్‌లు ఏరా ్పటు చేయాలన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ గిరిషా మాట్లాడుతూ జగనన్న లేఔట్‌లలో తప్పకుండా నీటి సౌకర్యం, కరెంట్ సదుపాయం కల్పించాలన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు సంబందిత హౌసింగ్ అధికారులు చిత్తశుద్దితో పని చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సకాలంలో మెటీరియల్ అందజేయడం జరుగుతుందని జిల్లాకు మంజూరయిన ఇళ్లన్నీ నిర్దేశించిన గడువులోపల పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ య్జోన కింద అన్నమయ్య జిల్లాకు 1391 ఇళ్లు మంజూరయ్యాయని ఇవన్ని గ్రౌండ్ అయ్యేటట్లు చూడాలన్నారు. జిల్లాలో రక్త హీనత ఉన్న గర్బిణీలు, బరువు తక్కువ గా ఉన్న పిల్లల సంఖ్యను జీరో శాతానికి తీసుకురావడానికి అధికారులందరు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు.

### పిల్లల అందమైన జీవితాన్ని

## ప్రమాదంలోకి నెట్టకండి

### -జిల్లా ఎస్పీ హర్షవర్దన్ రాజు

**రాయచోటి.నవంబర్ 24 ప్రభాతవార్త**



అన్నమయ్య జిల్లాలోని పిల్లల తల్లి దండ్రులు సాహసం చేసి వారికి వాహనాలు ఇచ్చి వారి అందమైన జీవితాన్ని ప్రమాదంలోకి నెట్టవద్దని అన్నమయ్య జిల్లా ఎస్పి హర్షవర్దన్‌రాజు కోరారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో మైనర్‌లు వాహనాలు నడపడం చట్టరిత్యా నేరమన్నారు. అలాగే మౌనర్‌లకు వాహనాలు ఇచ్చువారు కూడా శిక్షార్హులే అన్నారు. పిల్లలు వాహనాలు నడిపినప్పుడు వారికి వేగంగా తోలడం ఆనందం ఉంటుందని అయితే ప్రమాదం ఎలా పొంచి ఉంటుందో వాళ్లు గుర్తించలేరన్నారు. కావునా అజాగ్రత్త నిర్లక్ష్యం వద్దు పిల్లలకు వాహనాలు ఇచ్చి సాహసం తల్లిదండ్రులు చేయరాదని కోరారు. గత కొద్ది రోజులుగా ట్రాఫిక్ నిబందనలు పై స్పెషల్ డ్రైవ్‌లు పోలీస్‌లు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో ఎక్కువ భాగం ద్విచక్ర వాహనం వలన మైనర్‌లు నడపడం గమనించినట్లు ఎస్పి తెలిపారు. మైనర్‌లు వాహనాలు నడపడం వల్ల వారి తల్లిదండ్రులను కూడా పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. మైనర్‌లు రెండవ సారి కూడా వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహనం సీజ్ చేయడంతోపాటు వాహన యజమానికి మరియు తల్లిదం డ్రులకు జరిమానా విధించి కేసు నమోదు చేయడం జరుగుతుం దన్నారు. అతివేగం ట్రాష్ డ్రైవింగ్ చేయడం వలన మీ విలువైన ప్రాణాలతో పా టు ఎదుటివారి ప్రాణాలకు కూడా ప్రమాదం కలుగుతుందని ప్రతి ఒక్కరు గుర్తిం చాలని జిల్లా ఎస్పి హర్షవర్దన్‌రాజు కోరారు.


**అందరికీ వాటాలున్నాయి..**



వార్త IV వ పేజీలో


### ట్రిపుల్ఐటీలో

## ఉరి వేసుకుని విద్యార్థి ఆత్మహత్య



వేలాడుతున్న ఈశ్వరసాయి మృతదేహం, మృతదేహం వద్ద రోదిస్తున్న తల్లిదండ్రులు

**వేంపల్లె, నవంబరు 24, ప్రభాతవార్త :**

ఇడుపులపాయ ట్రిపుల్ఐటీలో పీయూసీ2 చదువుతున్న ఈశ్వరసాయి(17) అనే విద్యార్థి గురువారం ఆత్మహత్య చేసుకున్నాడు. అనంతపురం జిల్లా ఉరవ కొండకు చెందిన ఈశ్వరసాయి ఇడుపులపాయ ఆర్.కె.వ్యాలీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఇంటి వద్ద ఉన్న సమస్యలతో ఇతను హాస్టల్ గదిలోని సీలింగ్ ఫ్యాన్‌కు దుప్పటి సహాయంతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మధ్యాహ్నం భోజనం కోసం వచ్చిన తోటి విద్యార్థులు తలుపులు తెరవమని కోరగా.. తలుపులు తీయకపోవడంతో కేర్ టేకర్‌కు సమాచారం అందించారు. దీంతో వారు అధికారులకు సమాచారం ఇచ్చి కార్పెంటర్ సాయంతో తలుపులు తీసి చూడగా ఆత్మహత్య చేసుకున్న విషయం బయట పడింది. పోలీసులకు సమాఆరం ఇవ్వడంతో వారు వచ్చి పరిశీలించారు. గదిలో సూసైడ్ లెటర్ లభించినట్లు డైరెక్టరు సంధ్యారాణి తెలిపారు. సూసైడ్‌లెటర్‌లో విద్యార్థి రాసిన ప్రకారం తన తల్లిదండ్రులు కలహాలతో విడిపోయి ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో మనస్తాపంతో ఇతను ఆత్మహత్య చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమ్టాం నిమిత్తం వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డైరెక్టరు సంధ్యారాణి మాట్లాడుతూ విద్యార్థి చాలా ఇంటెలిజెండ్ అన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 9.8పాయింట్లు సాధించాడన్నారు. ఇతను సూసైడ్ చేసుకోవడం చాలా బాధాకరం అన్నారు. తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. సీఐ గోవిందరెడ్డి, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ట్రిపుల్ఐటీ అధికారులు, విద్యార్థి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## బోయనపల్లెలో నిషేదిత భూముల రిజిస్ట్రేషన్‌పై కొరఢా ఝుళిపించిన కలెక్టర్ గిరీషా

### మన్నూరు విఆర్ఓ సస్పెన్షన్ - భూ అక్రమాల్లో చిన్న చేపలపైనేనా వేటు?

### రిజిస్ట్రేషన్, రెవెన్యూ అధికారులపై చర్యలు ఎప్పుడు?

**రాజంపేట అర్బన్, నవంబరు 24 ప్రభాతవార్త**

రాజంపేట మండలం మన్నూరు రెవెన్యూ పొలంలో జాతీయ రహదారి పక్కనే బోయనపల్లెలో నిషేదిత భూములను రిజిస్ట్రేషన్ చేసేందుకు సర్టిఫికెట్ జారీ చేసిన గ్రామ రెవెన్యూ అధికారిని సస్పెన్షన్ చేస్తూ జిల్లా కలెక్టర్ గిరీషా గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సస్పెన్షన్ ఉత్తర్వులు రాజంపేట ఆర్‌డిఓ, తహశీల్దారు కార్యాలయాలకు చేరాయి. 'వార్త' దినపత్రికలో ఈనెల 15న 'రాజంపేటలో 4 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా' శీర్షికన కలెక్టర్ ఆదేశాలు ఖాతరు చేయకుండా నిషేదిత భూములను రిజిస్ట్రేషన్ చేసిన వైనం వార్త ప్రచురించడం జరిగింది. ఈ వార్త కథనంపై అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా విచారణకు ఆదేశించారు. నిషేదిత భూముల జాబితాలో మన్నూరు గ్రామ పొలం సర్వే నంబరు 55 ఉన్నప్పుడు ఎలా రిజిస్ట్రేషన్ చేశారని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఈ మేరకు రాజంపేట తహశీల్దారు ఎంవి సుబ్రమణ్యంరెడ్డి సమగ్ర నివేదికను రాజంపేట ఆర్‌డిఓ కోదండరామిరెడ్డికి, జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపినట్లు తెలుస్తోంది. సర్వేనంబరు 55 రస్తా పొరంబోకుగా ఆర్ఎస్ఆర్‌లో నమోదు అయ్యింది. రెవెన్యూ రికార్డుల్లో కూడ రస్తా పొరంబోకుగాను ఇప్పటికి నమోదు అయి ఉంది. అయితే అక్రమార్కులు 90 ఏళ్ల క్రితం నాటి సఫలీలో నమోదైన సమాచారం పుల్లంపేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం జారీ చేసిన ఓ పత్రం, మరో డాక్యుమెంట్ ఆధారంగా రాజంపేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో 61 సెంట్లు 2020 ఫిబ్రవరి 19న అప్పటి సబ్‌రిజిస్ట్రార్ సరస్వతి రిజిస్ట్రేషన్(డాక్యుమెంట నంబరు 836/2020) చేశారు. రిజిస్ట్రేషన్‌కు కేవలం అప్పటి విఆర్ఓ గోపాలకృష్ణంరాజు జారీ చేసిన సర్టిఫికెట్‌ను ఆధారం చేసుకొన్నారు. ఈ సర్టిఫికెట్ ఎలా జారీ చేశారని రాజంపేట తహశిల్దారు ఎం.వి సుబ్రమణ్యం, అప్పటి విఆర్ఓలు నోటీసులు జారీ చేశారు. ఈ మేరకు విఆర్ఓ సర్టిఫికెట్ తానే జారీ చేసినట్లు ఒప్పుకున్నారని తెలిసింది. అయితే సర్టిఫికెట్ జారీ చేసేందుకు అప్పటి తహశిల్దారు రవిశంకర్‌రెడ్డి, అప్పటి ఆర్‌డిఓ పి.ధర్మచంద్రారెడ్డిలు ఈ స్థలంపై జారీ చేసిన నివేదిక గురించి వివరించినట్లు తెలిసింది. ఈ వ్యవహారంలో అప్పటి తహశిల్దారు ఆదేశాల మేరకే నడుచుకొన్నట్లు విఆర్ఓ 'వార్త'కు కూడ తెలిపారు. ఇదిలా ఉండగా 55 సర్వేనంబరుకు సంబంధించి అప్పటి తహశిల్దారు రవిశంకర్‌రెడ్డి రెఫరెన్స్ నంబరు డి/161/2019 తేది 22.11.2019 ప్రకారం అప్పటి ఆర్‌డి పి.ధర్మచంద్రారెడ్డి కూడ జిల్లా కలెక్టర్‌కు రెఫరెన్స్ నంబరు బి/812/2019 తేది 10.12.2019 నివేదికను పంపారు. అయితే ఈ నివేదికకు ప్రస్తుతం నిషేదిత జాబితాలో పేర్కొన్న భూమిని రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంలో ఇద్దరు అధికారులు కేవలం అర్జీదారులు ఇచ్చిన పత్రాలను ఆధారం చేసుకొని కలెక్టర్‌కు నివేదిక పంపారు. ఈ నివేదిక అర్జీదారుని డాక్యుమెంట్లను సమర్పించినట్లుగా తెలుస్తోంది. అదే నివేదిక నేడు పరిగణలోకి తీసుకోనట్లు తెలుస్తోంది. రెవెన్యూ రికార్డుల్లో అసలు రిజిస్ట్రేషన్ చేసిన సర్వేనంబరే లేనట్లు తెలుస్తోంది. అలాంటప్పుడు ఈ భూమిని రిజిస్ట్రేషన్ చేసేముందు సబ్‌డివిజన్ చేసిన సర్వేయర్ ఎవరు? సర్వేయర్‌కు భూమి కొలిచి నివేదిక ఇవ్వమని ఏ తహశిల్దారు ఉత్తర్వులు ఇచ్చారు అన్నది తేలాల్సి ఉంది. అంతేగాకుండా 1బి అడంగల్‌ను పరిగణలోకి తీసుకోకుండా కోట్ల రూపాయల విలువైన భూములను రిజిస్ట్రేషన్ ఎలా చేశారన్నది సబ్‌రిజిస్ట్రార్‌పై అన్నమయ్య జిల్లా రిజిస్ట్రార్ మునిశంకరయ్య కూడ జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందజేసినట్లు సమాచారం. ఇప్పటికే తాళ్లపాక భూ కుంభకోణంలో కూడ ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకొనేందుకు సర్టిఫికెట్ జారీ చేసిన విఆర్ఓ పీరయ్యను జిల్లా కలెక్టర్ సస్పెన్షన్ చేశారు. అయితే రెవెన్యూ రికార్డులను పరిశీలించకుండానే రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై ఇప్పటివరకు కనీస చర్యలు కూడ తీసుకోలేదు. విఆర్ఓలు సర్టిఫికెట్‌లు జారీ చేసి బలవుతున్నారు తప్ప అసలు సూత్రదారులు, పాత్రదారులు తెరమీదకు రావడంలేదు. కోట్లు సొమ్ము చేసుకొన్న నేతలు తెరవెనుక ఉన్నారు. అమాయకులు బలవుతున్నారు. జిల్లా రెవెన్యూ అధికార యంత్రాంగం, జిల్లా పోలీసు యంత్రాంగం భూ కుంభకోణాలపై సూత్రదారులు ఎవరు? పాత్రదారులు ఎవరు? బినామిలను సృష్టించి సొమ్ము చేసుకొంటున్నదెవరో అన్న కోణంలో విచారించి భవిష్యత్తులో ఇలాంటి భూ కుంభకోణాలు, అక్రమాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



'వార్త' దినపత్రికలో ఈనెల 14న వెలువడిన వార్త కథనం

## పారిశ్రామిక రంగ ఆర్థిక పురోభివృద్ధికి కృషిచేయాలి

### 77 యూనిట్లకు రూ.8.02 కోట్ల మేర రాయితీలు మంజూరు

### డిఐఈపిసి సమావేశంలో కలెక్టర్ విజయ్‌రామరాజు





**కడప, నవంబర్ 24 ప్రభాతవార్త :**

జిల్లాలో పారిశ్రామిక రంగం ఆర్థిక పురోభివృద్ధికి.. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషిచేయాలని కలెక్టర్ విజయ్ రామరాజు పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్లోని బోర్డు మీటింగ్ హాలులో డిఐఈపిసి సమావేశం కలెక్టర్ విజయ్ రామరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తోపాటు జేసీ సి.ఎం. సాయికాంత్ వర్మ, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, శిక్షణా కలెక్టర్ రాహుల్ మీనా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలే జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అని ఆ దిశగా జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక నూతన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా పరిశ్రమల శాఖ అధికారులు, బ్యాంకు అధికారులు దృష్టి సారించాలన్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించి.. నూతన పరిశ్రమల ఆవిర్భావంతో పాటు బయటి ప్రాంతాల నుండి పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించేలా చర్యలు చేపడుతూ పెట్టుబడిదారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన పెంచాలన్నారు. పరిశ్రమల స్థాపన వల్ల వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి లభించడంతో పాటు.. జిల్లా ఆర్థిక ప్రగతి కూడా మెరుగుపడుతుందన్నారు. పారిశ్రామిక అభివృద్ధి పాలసీ (ఐ.డి.పి.) 2015-20, 2020-23 లను అనుసరించి జిల్లాలో అన్ని సెక్టార్లలోని మొత్తం 77 యూనిట్లకు గాను రూ. 8.02 కోట్ల రాయితీ మొత్తం విడుదలకు కమిటీ ఆమోదం తెలపడం జరిగిందన్నారు. అలాగే ఏపీఐఐసీ కి సంబంధించి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో కొత్త యూనిట్ల ఏర్పాటు కోసం వచ్చిన మూడు దరఖాస్తులను ఆమోదించడం జరిగింది. ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మి సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్ కు వివరించగా.. ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ శ్రీనివాస మూర్తి, డీపీఓ ప్రభాకర్ రెడ్డి, డిప్యూటీ చీఫ్/ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్ కృష్ణ మూర్తి, లీడ్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ దుర్గాప్రసాద్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ జావిద్ భాష, వాణిజ్య పన్నుల శాఖ, ఏపీఎస్ పిడీసీఎల్, లేబర్ శాఖల అధికారులు, డిక్కీ కో-ఆర్డినేటర్ శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్యులను ఆదుకున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

### - మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి

**తంబళ్లపల్లె, నవంబరు 24, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో అనారోగ్యం, ప్రమాదాల్లో గాయపడిన అభాగ్యులకకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధితో ఆదుకున్నట్లు మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి కొనియాడారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొత్తం ఆరు మంది బాధితులకు రూ.17లక్షలు సీఎం సహాయ నిధితో పాటు తనతో పాటు ఎంపీ మిథున్‌రెడ్డి, సొంత నిధులు అందించిన ఘనత వారికే దక్కిందన్నారు. ములకల చెరువు మండలం పత్తికోట పంచాయతీ సింధూరకు ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి సొంత నిధులు రూ.1.50లక్షలు, సీఎం సహాయ నిధి నుంచి రూ.5లక్షలు మొత్తం రూ.6.50లక్షలు, పీటీఎం మండలం కందుకూరఉ అగ్రహారానికి చెందిన గజ్జల సంతోష్‌కు రూ.5లక్షలు, పీటీఎంకు చెందిన విష్ణువర్ధన్‌కు రూ.60వేలు, కురబలకోట మండలం బ్రాహ్మణ వడ్డిపల్లెకు చెందిన శ్రావణికి రూ.2.50లక్షలు, తంబళ్లపల్లె మండలం కోటకొండ జయమ్మకు రూ.36వేలు, బి.కొత్తకోట మండలం గట్టుకు చెందిన రితేష్‌రెడ్డికి రూ.2.20లక్షలు, ఆయా మండలాల్లో ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు చెక్కులు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, వైకాపా యువ నేత ఎర్రగుండ్ల శివారెడ్డి, ప్రత్యేక ఆహ్వానితుడు చిన్న రెడ్డి, మండల వైస్‌ప్రెసిడెంట్ కరీం, బీసీ నాయకుడు రామ్మూర్తి, సర్పంచులు బాబురెడ్డి, నీలూ మైనుద్దీన్, మౌలాలి, ఎంపీటీసీ సరోజమ్మ, వైకాపా నాయకులు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి చేసిన సహాయానికి లబ్ధిదారులు ఆజన్మాంతం రుణపడి ఉంటారని తెలిపారు.

## పేదల అభ్యున్నతే జగన్ ప్రభుత్వ ధ్యేయం

### గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే

**పెండ్లిమర్రి, నవంబరు 24, ప్రభాతవార్త:**



పెండ్లిమర్రి మండలం కొండూరు గ్రామ సచివాలయం పరిది .లోని కొండూరు గ్రామ ఎస్టీ కాలనీ హరిజనవాడ, కొండూరులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఆ ఇంటికి ఎంత లబ్ధి చేకూరిందో వివరిస్తూ 3వ ఏట సంక్షేమ బావుటా లబ్ధి పత్రాన్ని ఎమ్మెల్యే అందజేశారు. కొత్త రేషన్ కార్డులు, రోడ్లు, వీదిలైట్లు, గృహాలు, పింఛన్లు కావాలని ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు తీసుకురావడంతో ఆయన సంబంధిత అధికారులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. 45 ఏళ్ల చేయూత పథకాలు కావాలని వాటికి సంబంధిత పత్రాలు తహసీల్దారు కార్యాలయంలో వీఆర్వో కాలయాపన చేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. అక్కడే ఉన్న అధికారులను పలిచి అలసత్వం వహిస్తే సహించేది లేదని అధికారులను ఘాటుగా మందలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు ఉదయ్‌భాస్కర్‌రాజు, ఎంపీడీవో అల్తాఫ్ హుసేన్, ఎంఈవో సుజాత, పీఆర్ఏఈ సుబ్బయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ముజీబ్, ఏవో బ్లెస్సీ, గ్రామ సచివాలయ సిబ్బంది, మండల కన్వీనర్ మాచనూరు చంద్రారెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు నాగేంద్రరెడ్డి, మాజీ సర్పంచ్ రాజారెడ్డి, నాగిరెడ్డి, సర్పంచ్ ప్రసాద్, ఎంపీటీసీ శివారెడ్డి, జిల్లా పరిషత్ వైస్‌ఛైర్మన్ బాలయ్య, ఉలవలపల్లె నారాయణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

మదనపల్లె, నవంబర్ 24 ప్రభాతవార్త:



ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఒంగోలులో జరిగే రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, మస్తాన్‌లు తెలిపారు. డిసెంబర్ నెలలో 7, 8,9 మూడురోజులుపాటు ఒంగోలులో జరిగే 5వ రాష్ట్ర మహాసభలో ఎస్.ఎ.డెంగే, ముజఫర్ అహ్మద్, సింగర్ వెల్‌శెట్టియార్, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాడిన నాయకులను స్మరించుకొంటా మన్నారు. రాష్ట్రంలోని 26జిల్లాల్లో 17 కార్పోరేషన్, 75 మున్సిపాలిటిలు, 31నగర పంచాయతీలు దాదాపు 60వేల మంది కార్మి కులు పనిచేస్తున్నారన్నారు. మున్సిపల్ రంగంలో కార్మికుల విధులు, హక్కులు పరిరక్షించేందుకు ఈ మహాసభను డిసెంబర్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏఐటియుసి అనుబంధంగా ఈ మహాసభలో వేదిక కానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మదనపల్లె ప్రదాన కార్యదర్శి నాగరాజు, గోపాల్, మధు, వాసు, శంకర్ నరసింహులు, ఓబులేసు పాల్గొన్నారు.

## తప్పులను ఎత్తి చూపడమే ప్రతిపక్షాల పని

మదనపల్లె, నవంబర్ 24 ప్రభాతవార్త:



పాలకపక్షాలు చేసే తప్పులను ఎత్తి చూపించడమే ప్రతిపక్షాల పని అంటూ టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ విమర్శించారు. గురువారం స్తానిక నిమ్మనపల్లె సర్కిల్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈయనతో పాటు టిడిపి నాయకులు బివి.రమణ, రాజన్నలు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఏపి ఎండిసి ఛైర్ పర్సన్ షమీంఅస్లాం, మున్సిపల్ ఛైర్ పర్సన్ మనూజ కిరణ్‌కుమార్‌రెడ్డి, వైస్ ఛైర్మెన్ జింకా వెంకటాచలపతిలు ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశంలో మదనపల్లె టిడిపి ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్‌పై వ్యక్తిగతంగా విమర్శలకు దిగడాన్ని ఖండించారు. మదనపల్లెలో షమీంఅస్లాంకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి అవకావం కల్పిస్తే ఆపార్టీకి వెన్నుపోటి పొడిచే వైఎస్‌ఆర్‌పార్టీలో చేరారని ఈ విధంగా కాంగ్రెస్ పార్టీని బలహీనపరచి పరోక్షంగా దేశంలో బిజెపి ప్రభుత్వం బలపడడానికి కారణమవుతున్నారని తెలిపారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

మదనపల్లె, నవంబర్ 24 ప్రభాతవార్త:



పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. గురువారం పట్టణంలోని 22వ వార్డు దొంతి వీధి సచివాలయం పరిధిలోని మెట్రోకాంప్లెక్స్ నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేపట్టారు. ఈ సందర్బంగా ఆ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యేకు మురుగునీటి కాలువలు, రోడ్లు, వీధి దీపాలు, పక్కాగృహాల గురించి విన్నవించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడం జరుగుతోందన్నారు. మూడేళ్ళలో పేదల కోసం ప్రభుత్వం నవరత్నాల పేరుతో అనేక పథకాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఖనిజ సంపద చైర్‌పర్సన్ షమీంఅస్లాం, కౌన్సిలర్లు ముబీనా సలీం, మేస్త్రీ శ్రీని వాసులు, ఎస్‌వి.రమణ, ఆర్‌వి.శివారెడ్డి, నాయకులు సలీం,రఫి, మెట్రో బాబ్‌జాన్, వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వక్ఫ్‌బోర్డు జిల్లా అధ్యక్షునికి అభినందనలు

మదనపల్లె, నవంబర్ 24 ప్రభాతవార్త:



మైనార్టీ వక్ఫ్‌బోర్డు జిల్లా అధ్యక్షులు ఎస్‌ఎ.కరీముల్లాకు అభినందనలు వెల్లువులా వచ్చాయి. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కరీముల్లా కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపిలు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, రెడ్డప్పలను కలిశారు. వీరితో పాటు ఎమ్మెల్యేలు నవాజ్‌బాషా, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలను కలసి వారికి కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లాలో మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తూ వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకొంటానని తెలిపారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి : డిఎల్‌డిఓ

కలికిరి, నవంబర్ 24 ప్రభాతవార్త :



మండలంలోని పంచాయితీల్లో ఉన్న సచివాలయాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మదనపల్లె డివిజన్ డెవలెప్‌మెంటు అధికారి లక్ష్మీపతి డిజిటల్ అసిస్టెంట్లను ఆదేశించారు. గురువారం ఎంపిడిఓ కార్యాలయంలో సచివాలయాల్లో ప్రజలకు అందించే ఈసర్వీసులపై ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రోజురోజుకు ప్రజలకు అందుబాటులో ఉండి వారికి గ్రామాల్లోనే సర్వీసలు అందించాలని మహోన్నత ఆశయంతో సర్వీసులు పెంచుతూ వస్తోందన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రభుత్వం అందించే సేవలు స్థానిక ప్రజలకు సకాలంలో అందించే బాధ్యత డిజిటల్ అసిస్టెంట్లపై ఉందన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల నుంచి సమస్యలపై అర్జీలు స్వకరించి వాటిని పరిష్కరించాలన్నారు. సచివాలయాలకు వచ్చే ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే ఈ సర్వీసులపై అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ గంగయ్య, ఈఓఆర్‌డి అబ్దుల్ కలాం ఆజాద్, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఆధార్ మొబైల్‌క్యాంపు విజయవంతం

కలికిరి, నవంబర్ 24 ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె పంచా యితీ సచివాలయంలో గురువారం నిర్వహించిన ఆధార్ మొబైల్ క్యాంపు కార్యక్రమం విజయవంతమైంది. ఈ క్యాంపులో డిజిటల్ అసిస్టెంట్ రామ్మోహన్ ఆధార్‌కార్డు లేకున్నా చిన్నపిల్లలకు, పెద్దలకు, ప్రజలకు అందరి వద్ద ధరఖాస్తులు స్వీకరించి అప్పటికప్పుడు ఆధార్ నమోదు చేసి కార్డులు అందించడం జరిగింది. ఈ క్యాంపు శుక్రవారం కూడా పలు సచివాలయంలో నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని స్తానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిజిటల్ అసిస్టెంట్ రామ్మోహన్ పేర్కొన్నారు.

## పుంగనూరు టు బెంగుళూరుకు ఆర్టీసి సర్వీసు

రామసముద్రం, నవంబర్ 24 ప్రభాతవార్త:

పుంగనూరు నుంచి వయా రామసముద్రం మీదుగా ఆర్టీసి సర్వీసును ఆర్టీసి అధికారులు వేశారు. ఈ బస్సు పుంగనూరు నుంచి రామసముద్రం, శ్రీనివాసపురం, చింతామణి మీదుగా బెంగుళూరుకి వెళ్ళనున్నట్లు అధికారులు తెలిపారు. ఆర్టీసి బస్సు సర్వీసును వేయాలని మండల ప్రజల కోరిక మేరకు వేసినట్లు తెలిపారు. దీంతో రామసముద్రం మండల వాసులకు బెంగుళూరుకు వెళ్ళేందుకు మార్గం సుగమం అయ్యిందన్నారు.

## ఆరోపణలు అవాస్తవం

కడప, నవంబర్ 24 ప్రభాతవార్త :

గత 15 సంవత్సరాలుగా ఎలాంటి మచ్చలేకుండా సామాజిక సేవలో ఉన్న జనీనీ సోషియల్ సర్వీసు సొసైటి మీద వస్తున్నటువంటి ఆరోపణలు అవాస్తమని సంస్థ అధ్యక్షుడు వాసుదేవకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. యర్రగుంట్ల మండలానికి చెందిన గజ్జల చెండ్రాయుడు ఆర్టీసిలో ఉద్యోగం ఇస్తామనడం వాస్తవం కాని డబ్బులు అడగడం తీసుకోవడం డిమాండ్ చేయడం అవాస్తమని, తనపై ఆరోపణలు నిరూపణకు చర్చకు సిద్దంగా ఉన్నాన్నారు. అసత్య ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలకు వెనుకాడబోమన్నారు.

## మంత్రిని కలిసిన మండల వైసిపి నాయకులు

రామసము ద్రం, నవంబర్ 24 ప్రభాతవార్త:



రామసముద్రం మండలం వైసిపి నాయకులు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, ఎంపి మిథున్‌రెడ్డిని గురువారం పుంగనూరులో కలిశారు. పుంగనూరు పర్యటనలో భాగంగా విచ్చేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి రామసముద్రం మండలం అభివృద్ధిపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ మండల అభివృద్ధికి అన్ని విధాల ఆదుకొంటామని మండల నాయ కులకు తెలిపారు. కార్యక్రమానికి మండల నాయకులు భాస్కర్‌గౌడ్, కేశవన్న, జయరామిరెడ్డి, కొండూరు క్రిష్ణారెడ్డి, నందకిషోర్‌రెడ్డి, సిహెచ్ ప్రకాష్, ఎంపిటిసి ఆనంద, ఎంపిటిసి రెడ్డప్ప, సర్పంచ్ చంద్ర, గెవెన్న, వేణుగోపాల్‌రెడ్డి, సాయిచరన్‌రాజు, సుధాకర్‌రాజు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి కుటుంబాన్ని విమర్శిస్తే సహించేది లేదు

కురబలకోట, నవంబర్ 24 ప్రభాతవార్త:



తంబళ్ళపల్లె నియోజకవర్గ అభివృద్ది పై శ్వేతపత్రానికి టిడిపి నాయకులు సిద్దమా అంటూ మండల వైసిపి నాయకులు సవాల్ విసిరారు. వెనుకబడిన తంబళ్ళపల్లె నియోజకవర్గాన్ని మూడున్నరేళ్లలో అన్ని విధాలుగా అభివృద్ది చేసిన ఘనత ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర పద్మశాల సంఘం డైరెక్టర్ విశ్వనాథ్, కురబలకోట ఎంపిపి దస్తగిరిసాబ్, మార్కెట్ కమటీ ఛైర్మెన్ డిఆర్.ఉమాపతిరెడి , మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం అంగళ్ళులోని మార్కెట్‌కమిటీ కార్యాలయంలో వారు స్తానిక విలేకర్లతో మాట్లాడుతూ మదనపల్లె మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ టిడిపి నాయకులు ఆర్‌జె.వెంకటేష్‌లు తంబల్లపల్లెలో ఎలాంటి అభివృద్ది జరగలేదని ఆవాక్కులు, చవాక్కులు పేలడాన్ని వారు ఖండించారు. 14ఏళ్ళ టిడిపి హాయంలో నియోజకవర్గంలో ప్రచార ఆర్బాటాలు తప్పా చేసిందేమిలేదని వారు దుయ్యపట్టారు. పెద్దిరెడ్డి కుటుంబం జోలికి వస్తే సామాన్య కార్యకర్త కూడా సహించరని హెచ్చరించారు. విమర్శలు మాని అభివృద్దికి సలహాలు, సూచనలు ఇవ్వాలని వారు హితవు పలికారు. సమావేశంలో సర్పంచ్ ఆర్‌కె.క్రిష్ణారెడ్డి, వైకాపా నాయకులు అంజాద్‌ఖాన్, రాజశేఖర్, ఫజురుల్లా,ఈశ్వర్ పాల్గొన్నారు.

## వక్ఫ్‌బోర్డు డైరెక్టర్‌గా ఫజురుల్లా

కురబలకోట,నవంబర్ 24 ప్రభాతవార్త:



జిల్లా వక్ఫ్‌బోర్డు మెంబర్‌గా అంగళ్ళుకు చెందిన వైస్‌ఆర్‌సిపి మైనార్టీ నాయకులు కె.ఫజురుల్లాను నియమిస్తూ నియామకపు ఉత్తర్వులు అందాయి. ఫజరుల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్‌గా నియమించి నందుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే ద్వారక నాథ్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్బంగా ఫజరుల్లా మాట్లా డుతూ వక్ఫ్‌బోర్డు అభివృద్దికి కృషి చేస్తానని తెలిపారు. ఈయనను వైసిపి నాయకులు చంద్రశేఖర్‌రెడి , దస్తగిరిసాబ్, ఉమాపతిరెడ్డి , ఆర్‌కె.క్రిష్ణారెడ్డి, రాజశేఖర్‌లు అభినందించారు.

## ప్రపంచ సవాళ్ళ పరిష్కారానికి కృషి చేయాలి

కురబలకోట, నవంబర్ 24 ప్రభాతవార్త:



సాంకేతికత సమాజం పర్యావరణకు సంబంధించి ప్రపంచ సవాళ్ళను పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బెంగుళూరుకు చెందిన ఇండియన్ ఇనిస్ట్యూట్‌ఆఫ్ సైన్సెస్ ప్రిన్సిపాల్ సైంటిస్ట్ ఆర్‌కె.గుణశేఖర్ అన్నారు. గురువారం మిట్స్ కళాశాలలో అడ్వాన్స్ ఇన్ మెటిరీయల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌పై అంతర్జాతీయ పరిశోదన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మెటిరీయల్ సైన్స్ ఏరోస్పేస్ నుంచి మెడిసిన్ వరకు ప్రతిదానిలో ప్రాముఖ్యత కలిగి ఉందన్నారు. ప్రతి విద్యార్థి డిసప్లనరి పరిశోదనలపై దృష్టి సారించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ యువరాజ్ మాట్లాడుతూ మిట్స్ ఆధ్వర్యంలో పరిశోదనల కోసం త్వరలో ఆర్‌డి కే ంద్రాన్ని స్థాపించ నున్నట్లు తెలిపారు. చెన్నైకు చెందిన ప్రొపెసర్ విఎస్‌ఎస్ కుమార్ టెక్నాలజీపై పట్టు సాధిస్తే రాణిస్తారని తెలిపారు. సదస్సులో కళాశాల ఛీఫ్ సైంటిస్టు అధికారి డాక్టర్‌ఈశ్వర్, అసోసియేట్ డీన్ తులసీరామ్‌నాయుడు పాల్గొన్నారు.

## బిటి కళాశాల విద్యార్థికి కబడిలో బెస్ట్ రైడర్ అవార్డు

మదనపల్లెక్రైం, నవంబర్ 24 ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ తెనాలిలో ఏకలవ్య స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన కబడ్డి పోటీలకు మదనపల్లెకు చెందిన బిటికళాశాల విద్యార్థి ఆర్.శ్రీనివాసులు ఎంపికయ్యారు. ఈనెల 19, 21తేదీలలో జరిగిన ఈ కబడ్డి జట్లులో పాల్గొని విజయం సాధించడం జరిగింది. ఈజట్టులో బిటికళాశాలకు చెందిన శ్రీనివాసులు బెస్ట్ రైడర్ ఆఫ్‌ది టోర్నమెంటు అవార్డు గెలుచుకొన్నారు. ఈఅవార్డును గెలుచుకొన్న శ్రీనివాసులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సుధా కర్‌రెడ్డి అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని అవార్డులతో ఉన్నత స్తాయిలో ఎదగాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డి.వెంకటరెడ్డి, ఫిజికల్ డైరెకటర్ నారాయణస్వామి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు నవంబర్ 24, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గంలో సీఎం సహాయ నిధి పథకం ప్రజలకు ఒక వరంగా భావిస్తున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురు వారం స్థానిక మున్సిపల్ కార్యాలయ చైర్పర్సన్ ఛాంబర్‌లో ప్రొద్దుటూరు నియోజక వర్గానికి చెందిన 8 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి కింద 26 లక్షల 80 వేల రూపాయల మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా సుమారు 5 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు కౌన్సిలర్లు వరికూటి ఓబులరెడ్డి ఇర్ఫాన్ భాష భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి పిట్టా బాలాజీ వైసిపి నాయకులు కల్లూరు నాగేంద్రారెడ్డి పాల్గొన్నారు.

## 21 నుంచి తాగునీరందిస్తాం : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు నవంబర్ 24, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలో అత్యంత సమస్య అధికంగా ఉన్న త్రాగునీటి సమస్యను అధిగమించేందుకు అమృత్ పథకం ద్వారా రూ. 120 కోట్లతో త్రాగునీరు అందించేందుకు పనులు పూర్తి చేసి డిసెంబర్ 21 రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రజలకు త్రాగునీరు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వెల్లడించారు. గురువారం అమృత పథకం పనుల పై అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ డిసెంబర్ 21 సీఎం పుట్టినరోజు సందర్భంగా ప్రొద్దుటూరు ప్రజల దాహార్తిని శాశ్వతంగా తీరుస్తున్నామని సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో శ్రీశైలం డ్యాం ఎండి పోతే తప్ప ప్రొద్దుటూరు ప్రజల గొంతు ఎండదన్నారు. వైసిపి మున్సిపల్ పాలక మండలిలో విజయం సాధిస్తున్నందుకు తమకు గర్వంగా ఉందన్నారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి కౌన్సిలర్లు వరికూటి ఓబులరెడ్డి ఇర్ఫాన్‌భాష భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి పాతకోట వంశీధర్ రెడ్డి వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## రైట్ హ్యాండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గర్భిణీకి రక్తదానం

పోరుమామిళ్ళ రూరల్, నవంబర్ 24ప్రభాతవార్త:



పోరుమామిళ్ళ పట్టణంలో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో పోరుమామిళ్ళ గ్రామానికి చెందిన రామస్వప ్న గర్భిణీ మహిళకు అత్యవసరంగా ఎబి పాజిటివ్ రక్తం అవసరం కాగా రైట్ హ్యాండ్ ఆర్గనేషన్ స్థాపకులైన షేక్ నాయక్ రసూల్‌ని సంప్రదించగా రసూల్ వెం టనే స్పందించి రైట్ హ్యాండ్ ఆర్గనేషన్ స్వచ్ఛ ంద సేవకుడైనా పోరుమామిళ్ళకు చెందిన షేక్ షబ్బీర్‌చే ఎబి పాజిటివ్ రక్తదానం చేపించారు. అడిగిన వెంటనే ముందుకు వచ్చి రక్తదానం చేసి పోరుమామిళ్ళ షేక్ షబ్బీర్‌ను సంస్థ డైరెక్టర్ పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో రైట్ అండ్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు అఖిల్, శ్రీను, ఉపాధ్యాయులు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పోరుమామిళ్ళ నుండి తిరుమలకు పాదయాత్ర చేపట్టిన జనసేన పార్టీ నాయకులు

పోరుమామిళ్ళ రూరల్, నవంబర్ 3ప్రభాతవార్త:



జగన్ పోవాలి, పవన్ రావాలి అనే నినాదంతో జనసేన పార్టీ నాయకులు పోరుమామిళ్ళ నుండి తిరుమలకు పాదయాత్ర గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాక్షస పాలన పోవాలని, రాముడి పాలన రావాలన్నారు. జగన్ అవినీతి పాలనను అంత మొందించి రాబోయే ఎన్నికలలో పవన్‌ను గెలిపించాలని రాష్ట్ర ప్రజలను కోరారు.

## మండల కన్వీనర్‌గా కానాల శ్రీకాంతరెడ్డి

రాజుపాళెం, నవంబరు24, ప్రభాతవార్త.



రెడ్డి కమ్యూనిటి డెవలప్‌మెంట సొసైటి మండల కన్వీనర్‌గా కానాల శ్రీకాంతరెడ్డి నయమితులైనారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రెడ్ల ఐకత్య, అభివృద్దే ధ్యేయంగా, రెడ్లలో వెనుకబడిన వారి అభివృద్దికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో కులమతాలకు అతీతంగా అందరు కలిసి మెలసి జీవనం సాగించు విధానం, కష్టాలలో ఉన్నవారికి ఒకరికి మరొకరు తొడ్పాటు అందించు సంస్కృతి మెరుగు పరుస్తూ భేధాభిప్రాయం లేకుండా అందరికి అందుబాటులో ఉంటూ నాపైన నమ్మకంతో అప్పగించిన బాధ్యతను అధ్యక్షులు యర్రంరెడ్డి సురేంద్రనాథరెడ్డి,కార్యదర్శి డాక్టరు. బి.వెంకటేశ్వరరెడ్డి గారితో కలిసి ముందుకు సాగుతూ బాధ్యతను నెరవేరుస్తానని తెలిపారు.

## కడప ఉక్కు ఫ్యాక్టరీ సాధనకై పాదయాత్రలు

ప్రొద్దుటూరు నవంబర్ 24, ప్రభాతవార్త



కడప ఉక్కు ఫ్యాక్టరీ సాధనకై సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రలను సమిష్టిగా జయప్రదం చేయాలని అఖిలపక్ష కమిటీ సంఘీభావం తెలిపింది. గురువారం స్థానిక పద్మశాలీయ కళ్యాణ మండపంలో సిపిఐ పట్టణ సమితి ఆధ్వ ర్యంలో బి రామయ్య అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య మాట్లా డుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల ఓటు బ్యాంకుగా మాత్రమే పాలన కొనసాగిస్తున్నారని ఏ ఒక్క పరిశ్రమ నిర్మించకుండా తీవ్ర అన్యా యం చేస్తున్నాడని విమర్శించారు టిడిపి కడప పార్లమెంట్ అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి మాట్లాడుతూ ప్రజలు ప్రతి అంశాన్ని గమనిస్తున్నారని తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నజీర్ అహ్మద్ మాట్లాడుతూ పాదయాత్రకు మద్దతు ఉంటుందన్నారు. జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి మాట్లా డుతూ కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం ఎన్నికలకు ఆయుధంగానే వైసిపి చూస్తోం దన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర మాట్లాడుతూ ఈ నెల 9న కన్యతీర్థం నుండి మొదలయ్యే పాదయాత్ర ముద్దనూరు జమ్మలమడుగు మీదుగా పదవ తేదీన ప్రొద్దుటూరు చేరుతుందన్నారు ప్రొద్దుటూరులో భారీ బహిరంగసభ నిర్వ హించాలని నిర్ణయించామన్నారు సమావేశంలో విరసం వరలక్ష్మి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి ఎస్ ముక్తియార్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి గ్రంథాలయ మాజీ డైరెక్టర్ జింకా సుబ్రహ్మణ్యం సిపిఐ పట్టణ కార్య దర్శి సుబ్బరాయుడు జమ్మలమడుగు ఏరియా కార్యదర్శి మిడుతూరు ప్రసాద్ పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలకు స్థల సేకరణ చేపట్టాలి

వాల్మీకిపురం, నవంబరు 24 ప్రభాతవార్తః



నిరుపేదల ఇళ్ల స్థలాలకు స్థలసేకరణ చేపట్టాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి గురువారం జిల్లా కేంద్రం లోని రాయచోటిలో కలెక్టర్ గిరీషా పీఎస్ ను కలుసుకొని నియోజకవర్గంలోని పలు సమస్యలపై చర్చించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ జాతీయ రహదారికి భూములు కోల్పోయి నష్ట పరిహారం అందని రైతులకు త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు నష్టపోకుండా మండల యూనిట్‌గా తీసుకుని నష్టపరి హారం అందించాలని కోరారు. నియోజకవర్గంలో ఇళ్ల స్థలాల కోసం నిరుపేదలు అర్జీలు పెట్టు కుంటున్నారన్నారు. అనంతపురం ఎస్పీ హర్షవర్ధన్‌రాజును మర్యాదపూర్వకంగా కలుసుకుని నియోజకవర్గంలోని పెండింగ్ భవనాలకు నిధులు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చింతలఆనందరెడ్డి, పాల్గొన్నారు.

## సాంకేతిక సమస్యలు రానీయొద్దు

వాల్మీకిపురం, నవంబరు 24ప్రభాతవార్తః



న చి వా ల య ా ల లో సాంకేతిక సమస్య లు రాకుండా చూసుకోవాలని వాల్మీకి పురం ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్ పేర్కొన్నారు. గురువారం స్థానికమండల కార్యాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయంలో ప్రజలకు అందించే సేవల సమ యాన బాధ్యతగా వ్యవహరిస్తూ సమస్య లు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ అంశాలపై శిక్షణ కార్యక్రమంనిర్వహించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శకుంతల, ఈఓ ఉదయ్ కుమార్, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పోరుమామిళ్ళను అన్ని విధాల అభివృద్ధి పరుస్తాం - ఎమ్మెల్సీ

పోరుమామిళ్ళ రూరల్, నవంబర్ 24ప్రభాతవార్త:



పోరుమామిళ్ళను అన్ని విధాల అభివృద్ధి పరుస్తామని ఎమె ్మల్సీ డి.సి. గోవిందరెడ్డి పేర్కొన్నారు. గురువారం కాపు వీధిలోని తిప్పారెడ్డి సందులో మురికినీటి కాలువ కోసం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి మాట్లాడుతూ పోరుమామిళ్ళ మేజర్ గ్రామ పంచాయతీని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచడానికి ఎమ్మెల్యే నిధులు, ఎమ్మెల్సీ నిధులు, ఎంపి నిధులు కూడా తీసుకొని వచ్చి రోడ్లు డ్రైనేజి కాలువలు నిర్మిస్తామన్నారు. బద్వేల్ నియోజకవర్గానికి ముఖ్యమంత్రి వైఎస్. జగన్ రూ.500 కోట్లు నిధులు మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కమిషన్ ఛైర్మెన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బాషా, బద్వేల్ మార్కెట్ యార్డు మాజీ ఉపాధ్యక్షుడు కల్లూరి రమణారెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, మండల కో అప్షన్ మెంబర్ అల్లా, పంచాయతీ ఉపసర ్పంచ్ రాళ్ళపల్లి రవి, వైసిపి నాయకులు డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, మాజీ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ రాళ్ళపల్లి నరసింహులు, ఆలమూరి మురళీ, నాయబ్, అధికారులు ఎంపిడివో నూర్జహాన్, పంచాయతీ కార్యదర్శి ఎన్.వి.సుబ్బారెడ్డి, మండల ఇంజనీర్ ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాడు నేడు పనులు త్వరగా పూర్తి చేయాలి

-పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్

రాయచోటి, నవంబరు 24 ప్రభాతవార్త

రెండో దశ మనబడి నాడు నేడు పనులు త్వరగా పూర్తి చేయాలని పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ అధికారులును ఆదేశించారు. గురువారం విజయవాడలోని సమగ్ర శిక్షా కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్‌లు, జిల్లా విద్యాశాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో రెండవ దశ మనబడి నాడు నేడు పనులు పురోగతి పై పాఠశాల ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్యదర్శి కాటమనేని భాస్కర్ తో కలసి విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి బి.రాజశేఖర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతతో నిర్దేశించి చేసిన పనులకు సంబందించి ఎప్పటికప్పుడు ఖర్చులు ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా ఇంజనీరింగ్ అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. నాడు నేడు సబ్ ప్రాజెక్ట్స్ అన్ని కూడా వంద శాతం గ్రౌండ్ కావాలన్నారు. జగనన్న విద్యా కానుక సంబందించి బయోమెట్రిక్ పెండింగ్ లేకుండా క్లియర్ చేయాలన్నారు. బడి బయట ఉన్న పిల్లలపైన ప్రత్యేక దృష్టి పెట్టి పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గిరీషా పిఎస్, డీఈవో రాఘవరెడ్డి, సమగ్రశిక్ష సిఎంఓలు కరుణాకర్, చంద్రశేఖర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎపి రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా గుల్జార్‌బాషా

రాజంపేట అర్బన్, నవంబరు 24 ప్రభాతవార్త



రాష్ట్ర రహదారుల అభివృద్ధి సంస్థ (ఆర్‌డిసి) డైరెక్టర్‌గా గండికోట గుల్జార్‌బాషాను నియమిస్తూ ప్రభుత్వం జిఒ జారీ చేసింది. ఎప్పుడో 6 నెలల క్రితమే ఈ నియామకం జరిగినా ఇప్పుడు జిఒ జారీ కావడం గమనార్హం. ఆర్‌డిసి డైరెక్టర్‌లుగా ప్రభుత్వం 14 మందిని నియమిస్తూ అధికారికంగా జిఒఎంఎస్ 41ని జారీ చేసింది. కొత్త డైరెక్టర్లంతా ఈనెల 28న ప్రమాణ స్వీకారానికి రావాలని సమాచారం అందినట్లు గుల్జార్ బాషా పేర్కొన్నారు. తన నియామకానికి సిఫారసు చేసిన ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలకు గుల్జార్‌బాషా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం అంకితభావంతో పని చేస్తానని పేర్కొన్నారు. సిఎం ఇచ్చిన అవకాశాన్ని ఆర్ అండ్ బిలో ప్రజలకు అవసరమైన పనులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా పాటు పడతానన్నారు.

## ఆర్యవైశ్య కార్తీక వన భోజన కార్యక్రమం పట్ల పలువురు హర్షం

**సహకరించిన పలువురిని సత్కరించిన ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు**





పత్తి వెంకటసుబ్బయ్యను సత్కరిస్తున్న ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు.
పరిటాల వెంకటేశ్వర్లును సత్కరిస్తున్న ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు.

బద్వేలు అర్బన్, నవంబరు 24 ప్రభాతవార్త :

బద్వేలు పట్టణంలో సుమారు 1300 ఆర్యవైశ్య కుటుంబాల ఆధ్వర్యంలో మొట్ట మొదటిసారిగా నిర్వహించిన ఆర్యవైశ్య కార్తీక వన భోజన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఆర్యవైశ్యులకు ప్రోగ్రామ్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం ప్రోగ్రామ్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు, బాలాజీ గ్రూప్ ఎండి కె.వి.సుబ్బారావు, అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్, మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, తుమ్మలపెంట సురేష్ బాబు, యంసి ఫర్నీచర్ మదళ్ళపల్లె సునీల్ కుమార్, 9వ వార్డు కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లు, వల్లంకొండు వెంకట రమణ, కొండపల్లి వెంకట సుభాష్ కుమార్, పరిటాల వెంకటేశ్వర్లు, పత్తిరాజాగారి శ్రీనివాసులుతో పాటు పలువురు కార్తీక ఆర్యవైశ్య వన భోజనాలకు సహకరించిన పలువురు దాతలను సత్కరించి, స్వీట్ బాక్సు అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం శ్రీనివాస ట్రేడర్స్ పత్తి వెంకట సుబ్బయ్య, సముద్రాల రాధాకృష్ణమూర్తి, తుమ్మలపెంట వెంకట సుబ్బయ్య, దర్శి సుబ్రమణ్యం, చాటకొండు ప్రసాద్‌తో పాటు పలువురు మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పడుతూ పలువురు ఆర్యవైశ్యులను ఆకట్టుకునే విధంగా ఆర్యవైశ్య కార్తీక వన భోజన మహోత్సవాన్ని మొదటి సారిగా చేపట్టిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులందరూ ఒకే వేదిక వద్దకు చేరుకోవడంతో ప్రతి ఒక్కరికీ ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయడం సంతోషకరం అని ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లకు వారు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ రాబోవు రోజులలో ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని వారు ఆకాంక్షించారు.

## కెఎస్‌ఆర్‌ఎం కళాశాలలో ఐయుసిఇఇ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సందర్శన





కడప, నవంబర్ 24 ప్రభాతవార్త :

కడప నగర శివారులోని కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఐయుసిఇఇ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, డీన్ ఏమిరైటస్ డాక్టర్ కృష్ణ వేదుల ప్రఖ్యాత మసాచూసెట్స్ విశ్వవిద్యాలయం (లోవెల్) అమెరికా, వారు కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నిజమైన ఇంజనీరింగ్ విద్య యొక్క సారాంశాన్ని వ్యాప్తి చేయడానికి, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తోడ్పాటు అవ్వడానికి మా విద్యార్థి విభాగం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఇండో యూనివర్సల్ కోలాబరేషన్ ఫర్ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ అనేది విద్యార్థులలో నాయకత్వం, ప్రాజెక్ట్ ఆధారిత కార్యకలాపాలను ప్రోత్సహించడానికి ప్రాంతీయ మరియు జాతీయ సమావేశాలను సులభతరం చేసే సంస్థ ఐయుసిఇఇ ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ఈ అధ్యాయం ద్వారా సుస్థిరత మరియు సాంకేతికలపై అవగాహన డిజైన్ థింకింగ్, క్రిటికల్ థింకింగ్, క్రియేటివిటీ, ప్రాబ్లమ్ సాల్వింగ్, మెషిన్ లర్నింగ్, పైథాన్ ప్రోగ్రాం, వంటి నేర్చుకోవడానికి విద్యార్థులకు వినూత్న ఆలోచనలు వాస్తవికంగా వారిని ప్రోత్సహించడం జరుగుతుందని, ఐయుసిఇఇ చాప్టర్ యొక్క ప్రధాన ముఖ్య ఉద్దేశం విద్యార్థుల అభివృద్ధి ఉజ్వల భవిష్యత్తు కోసం సన్నద్ధం చేయడానికి తాజా సాంకేతిక, పరిశోధన నైపుణ్యాలతో సమగ్ర పరచడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కళాశాల యాజమాన్యం, వివిధ విభాగాల అధిపతులను, డీన్లు, సిబ్బంది విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ కందుల మదన్ మోహన్ రెడ్డి, ప్రధానాచార్యులు డాక్టర్ వి.ఎస్.ఎస్. మూర్తి కార్యక్రమం నిర్వాహకులు శ్రీ ఆర్ వి శ్రీహరి, రాజేంద్ర కుమార్, సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my clint m/s shriram city union finance ltd,Kadapa2 branch issues the following notice to the General public my client intend to grant loan to smt. Smt. Gongalreddy Nagamani W/o G.Sesha Reddy all are residents of Door No.42/525-6-1, N.G.O.Colony, Chinna Chowk, Kadapa, YSR District, Andhra Pradesh,.by motgages,sale agreements,cour attachments,court disputes,etc,shall be informed to the addresses mentioned below within 5days.from the date of this notice.otherwise matter objections will not bind on my clients in the regard

SCHEDULE OF IMMOVABLE PROPERTY

Y.S.R.Kadapa District, Kadapa Registration District, Kadapa Sub District, Kadapa City and Municipal Corporation Area, Palampalle village accounts, Circar Wet D.No.360/1A2 a total extent of Ac.2.06 ½ cents and in it an extent of Ac.1.00 cents and in it an extent of Ac.0.50 cents or 0.202 hectors of land, bounded on:- Y.S.R.Kadapa District, Kadapa Registration District, Kadapa Sub District, Kadapa City and Municipal Corporation, Chinna Chowk, N.G.O. Colony, D-Block, near Sub Jail, ChinnaChowk village accounts, Circar Dry, D.No.1037, Plot bearing Nos.3252 and 3271 an extent of382.52 sq.yards or 320 sq.mts of vacant site, bounded on:-

East : Site in Plot Nos.3253 and 3270, West : Vacant site in Plot Nos.3251 and 3272 in favour of G.Sesha Reddy, North : Madras Main Road, South : Road, Within these site admeasuring East to West 32.80 ft. or 10.00 mts and North to South, 104 ft. or 32 mts comprising a total extent of 382.52 sq.yards of vacant site only.

SHAIK KHAJA MOHIDDIN, ADVOCATE PRODDATUR, KADAPA

## పలు అభివృద్ధి పనులకు భూమి పూజ

ప్రొద్దుటూరు నవంబర్ 24, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 30 37 వార్డులలో సుమారు 50 లక్షల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాచమల్లి శివప్రసాద్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజులు ప్రాతినిధ్యం వహిస్తున్న 37వ వార్డులో శ్రీ భావన ఋషి దేవాలయం ఎదురుగా ఉన్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు 22.50 లక్షలతో పనులు ప్రారం భించామన్నారు. పట్టణ పరిధిలో ఇప్పటికే సుమారు 80 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు గత తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో అభివృద్ధి మరుగున పడిన వాస్తవాన్ని ఆయన గుర్తు చేశారు పట్టణంలో చేయ వలసిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు కార్యక్రమంలో కౌన్సిలర్లు వరికూటి ఓబులరెడ్డి పాతకోట వంశీధర్ రెడ్డి వైసిపి 30వ వార్డు ఇన్చార్జి మీగడ చంద్రశేఖర్ రెడ్డి దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఉట్టి నాగశయనం వైసీపీ నాయకులు ఎద్దుల రాయపరెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

ముద్దనూరు నవంబర్ 24, ప్రభాతవార్త



జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ముద్దనూరు మండలాధ్యక్షుడు ప్రదీప్ కుమార్ రెడ్డి,లు ఇక్కడి రోడ్డు నిర్మాణ పనికి భూమి పూజ చేశారు.ముద్దనూరు పట్టణం నుండి కొసినేపల్లి మీదుగా ఆర్టిపి వైపుకు 6.5 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణా నికి మొత్తం 4.20 కోట్ల రూపాయలతో పని జరుగుతుందని ముద్దనూరు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఇక్కడ జరిగిన భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎంపీపీ ప్రదీప్కుమార్ రెడ్డితో పాటు అనేక మంది స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు ,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## దూర విద్య సెల్ఫ్ సెంటర్లను రద్దు చేయాలి

కడప ఎడ్యుకేషన్, నవంబరు 24, ప్రభాతవార్త:

వెంకటేశ్వర యూనివర్శిటీ పరిధిలోని దూరవిద్య పరీక్షలు డిసెంబరు 8వ తేదీ నుంచి ప్రారంభం అవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సెల్ఫ్ సెంటర్లను రద్దు చేయాలని ఏపీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జయవర్ధన్ డిమాండ్ చేశారు. గురువారం విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ శ్రీవెంకటేశ్వర యూనివర్శిటీ దూరవిద్య పరీక్షలో భాగంగా డిసెంబరు నెలలో జరగనున్న పరీక్షలలో యూనివర్శిటీ పరిధిలో జరుగు సెల్ఫ్ సెంటర్లను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సెల్ఫ్ సెంటర్ల పేరుతో విద్యార్థుల దగ్గర నుంచి యాజమాన్యాలు వేలాది రూపాయలు వసూలు చేసి అక్రమాలకు పాల్పడు తున్నారని, యూనివర్శిటీ అధికారులకు డబ్బులు ఇవ్వాలని చెబుతూ మాస్ కాపీయింగ్ జరపడానికి డబ్బులు ఇవ్వాలని విద్యార్థుల వద్ద అక్రమంగా వసూలు చేస్తున్నారన్నారు. సెల్ఫ్ సెంటర్ రద్దు చేయని పక్షం లో ఏపీఎస్యూ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.

## బాల్య వివాహాలపై అవగాహన

కడప లీగల్, నవంబరు 24, ప్రభాతవార్త:

వివాహ చట్టాలు, డైవోర్స్, బాల్య వివాహాలు, హ్యూమన్ ట్రాఫికింగ్ అనే అంశాలపై గురువారం జిల్లా సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.కవిత న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని టోల్ఫ్రీ నెంబరు 1098పై అవగాహన కల్పించారు. మహిళా చట్టాలైన 498 ఎ, డొమెస్టిక్ వైలెన్స్ యాక్ట్, జువైనెల్ జస్టిస్ యాక్ట్, వివాహ చట్టాలను వివరించారు. ఏమైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారిని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో హోం నిర్వాహకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## రాముని సన్నిధిలో అయ్యప్ప పూజలు

కడప కార్పొరేషన్, నవంబరు 24, ప్రభాతవార్త:



శ్రీకోదండ రాముని సన్నిధిలో అయ్యప్ప స్వామి మండల పూజ, గ్రామోత్సవం ఈనెల 25 నుంచి 27 వరకు వైభవోపేతంగా జరుగనుందని కోదండ రామాలయ ధర్మకర్త వెంకట్రెడ్డి పేర్కొన్నారు. గురువారం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీకోదండ రామాలయం ప్రాత్రికేయుల సమావేశంలో వెంకటరెడ్డి మాట్లాడుతూ 20 ఏళ్లుగా అయ్యప్ప స్వామి మండల పూజ ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 25న స్వామికి పుష్పాభిషేకం, 26న అభిషేకం, విశేషాలంకరణ, 27న గ్రామోత్సవం నిర్వహిస్తా మన్నారు. అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి అధ్యక్షులు రాజుదేశ్ పాండే, ఒంగోలు లక్ష్మీరెడ్డి బృందాలతో భజన కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో గురుస్వామి రామలింగం, సభ్యులు శ్రీరంజన్రెడ్డి, విశ్వనాథ్రెడ్డి, సుబ్బయ్య, మల్లికార్జునరెడ్డి, సుదర్శన్రెడ్డి, సుధీర్, సహదేవరెడ్డి పాల్గొన్నారు.

## కడప మార్కెట్ యార్డు ఛైర్మన్కు ఎమ్మెల్సీ శుభాకాంక్షలు

కడప కార్పొరేషన్, నవంబరు 24, ప్రభాతవార్త:



కడప మార్కెట్ యార్డు ఛైర్మన్గా ఎన్నికైన గంగాదేవి, ఆమె భర్త వైసీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు బంగారు నాగయ్య యాదవ్ను ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో అఖిల భారతీయ యాదవ సభ జిల్లా అధ్యక్షులు కొప్పల శివయాదవ్, ఉపాధ్యక్షులు బిల్లా రమణ యాదవ్, శేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ డైరెక్టర్గా నియమించినందుకు సీఎంకు కృతజ్ఞతలు

కడప కార్పొరేషన్ నవంబర్ 24, ప్రభాతవార్త





మార్కెట్ యార్డ్ డైరెక్టర్గా నన్ను నియ మించిన సీఎం జగన్మోహన్రెడ్డికి, సహకరించిన ఉప ముఖ్యమంత్రి అంజాద్బాషా, మేయర్ సురేష్బాబులకు పల్లె కొండు సంపత్కుమార్ కృతజ్ఞతలు తెలి పారు. గురువారం వారిని కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సన్మా నించిన వారిలో వైసీపీ నాయకురాలు చైతన్య, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్, దళిత నాయకులు ఉన్నారు.

మార్కెట్ యార్డు డైరెక్టర్గా నన్ను నియమించిన సీఎం జగన్మోహన్రెడ్డికి, సహకరించిన ఉప ముఖ్యమంత్రి అంజాద్బాషా, మేయర్ సురేష్బాబులకు కృతజ్ఞతలు తెలిపినట్లు గోపాలకృష్ణ తెలిపారు. 3వ డివిజన్ వైసీపీ ఇన్ఛార్జి సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం వారిని కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.మార్కెట్ యార్డు వైస్ఛైర్మన్గా నన్ను నియమించిన సీఎం జగన్ మోహన్ రెడ్డికి, సహకరించిన ఉప ముఖ్యమంత్రి అంజాద్బాషా, మేయర్ సురేష్బాబుకు మియా కృతజ్ఞతలు తెలిపారు.

## విఆర్ఎస్ఎస్ ప్రెసిడెంట్ పదవికి రాజీనామా

మదనపల్లె, నవంబర్ 24 ప్రభాతవార్త:



వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి (విఆర్ఎస్ఎస్) సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి మక్కినేని వేణుగోపాల్ రాజీనామా చేశారు. మదనపల్లెలోని తన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మట్లాడుతూ వ్యక్తిగతమైన అంశాలపై కుట్రలు, కుతంత్రాలు జరుగు తున్నాయని తెలిపారు. వీటి మద్య విఆర్పిఎస్ఎస్ లో ఇమడ లేక పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నానన్నారు. సంఘ వ్యవస్థాపకులు పొదల నరసింహులకు కృతజ్ఞ తలు తెలిపారు.

## బాలురు వాహనాలు నడపడం చట్టరీత్యానేరం : సీఐ

పీలేరు,నవంబరు 24,ప్రభాతవార్తః



తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇచ్చి వారి అందమైన జీవితాన్ని ప్రమాదంలోకి నెట్టడం సరికాదని సీఐ మోహన్రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గురువారం సీఐ విలేకరులతో మాట్లాడుతూ బాలురు వాహనాలు నడిపితే చట్ట రీత్యానేరం అన్నారు. బాలురు అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతా యన్నారు. కొద్దిరోజులు ట్రాఫిక్ నిబంధనలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తు_న్నామ న్నారు. అందులో ముఖ్యంగా మైనరు బాలురులు వాహనాలు నడుతుపున్నట్లు గుర్తించామన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించి, ట్రాఫిక్ నిబంధనలపై స్పెషల్ డ్రైవ్లు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. వాహనాలకు సంబంధించిన రికార్డులు ఉంటేనే వాహనాలు నడపాలన్నారు. ఆటో డ్రైవర్లు ఎక్కువగా మంది ప్రయాణికులను ఎక్కించుకుంటే జరిమానాలు విధిస్తా మన్నారు. ఆటో డ్రైవర్లు తప్పని సరిగా యూనిఫామ్ ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించాలన్నారు. పోలీసు నెంబర్లు కూడా కలిగి ఉండాలన్నారు. మైనరు బాలురులకు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులకు జరినామాలు విధించడం జరుగుతుందన్నారు.

## సత్యసాయిబాబా సేవలు చిరస్మరణీయం

వాల్మీకిపురం, నవంబరు 24ప్రభాతవార్తః



శ్రీసత్యసాయిబాబా సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయిబాబా పుట్టినరోజును పురస్కరించుకుని సాయిమందిరంలో మమకారంల పెన్నిది మాతమూర్తి నాకతజ్ఞత అంశంపై జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈపోటీలలో వివేకానంద హైస్కూల్కు చెందిన తేజస్వీ జిల్లా స్థాయిలో ప్రథమ విజేతగా, నవాజ్బాషా తతీయ బహు మతి గెలుపొందారు. మండల స్థాయి పోటీలలో హేమస్వితారెడ్డి, కష్ణ, కౌసిక్, శ్యామ్ ప్రసాద్రెడ్డిలు బహుమతులు గెలుచుకున్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో మానవతాస్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కష్ణమూర్తి, సేవాసమితి సభ్యులు నాయకులు వివేకానందరెడ్డి, కేశవరెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

## వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఊరేగింపు



వాల్మీకిపురం, నవంబరు 24 ప్రభాతవార్తః

పడమర పొలిమేర ధర్మపతంలో వెలసిన శ్రీకార్యసిద్ధి అభయాంజనేయ స్వామి సమూహ దేవాలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామిని పట్టణ పురవీధులలో ఊరేగించారు. ఉదయం స్వామిని పట్టణ పురవీధులలో ఊరేగించారు. ఉదయం స్వామివారికి సుప్రభాతం, అర్చన, అభిషేకాలు నిర్వ హించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్య క్రమంలో అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## కసి, కృషి, తపన ఉన్నత మార్గాలకు సోపానాలు

కడప ఎడ్యుకేషన్, నవంబరు 24, ప్రభాతవార్త:



దివ్యాంగుల విద్యార్థులకు మనోధైర్యా న్ని ఆనందాన్ని, ఉత్సాహాన్ని పెంపొం దిం చే విధంగా గురువారం ఆటల పోటీ కార్యక్రమం నిర్వహించారు. వారి వైక ల్యాన్ని మైమరిపించే విధంగా ఆటల పోటీల కార్య క్రమం దివ్యాంగుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణ కిశోర్ సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్రెడ్డి వారి నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా సుమారు 700 మంది విద్యా ర్థులు పాల్గొన్నారు.వికలాంగుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణకిశోర్ మాట్లాడుతూ ఈ సమాజాంలో దివ్యాంగ విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారిలో మనోధైర్యాన్ని నింపేందుకు ఆటల పోటీలు నిర్వహించామని చెప్పారు. జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబ వరం ప్రభాకర్రెడ్డి మాట్లాడుతూ నేటి దివ్యాంగుల విద్యార్థులు రేపటి సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి రాష్ట్ర రాష్ట్ర ప్రభు త్వం వారికి ఎన్నో గొప్ప గొప్ప అవకాశాలు కల్పిస్తోందన్నారు. కార్యక్రమంలో ఐఈడీ కోఆర్డినేటర్ మిట్ట కేశవరెడ్డి, స్వచ్ఛంద సంస్థలు హెలెన్ కెల్లర్, దౌలత్ఖాన్, అల్సిఫా స్పెషల్ స్కూల్ రఫీ, రాష్ట్రీయ సేవా సమితి ప్రొద్దుటూరు, కడప, ఆశా నిలయం, అక్షయ ఆకృతి, విజేత స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నాయి.

## ఎస్ఎంఎఫ్ వినియోగంపై అవగాహన

కేవి.పల్లె, నవంబరు 24ప్రభాతవార్తః



మండలంలోని నాడు-నేడు మొదటి విడత ఫేజ్3 పాఠశాలల హెచ్ఎంలకి స్కూల్ మెయింటెనెన్సు ఫండ్ విని యోగం పై ఎంఈఓ రెడ్డిబాషా అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం జరిగింది. ఎంఈఓరెడ్డి బాషా మాట్లాడుతూ ఎస్ఎంఎఫ్ వినియోగం ప్రభుత్వ పాఠశాల మౌళిక సదుపాయాల కల్పన కొరకు ఉపయోగించుకోవాలని మొదటగా ఎస్ఎమ్టీ ఎస్యాప్ లాగిన్లో పేరెంట్సు కమిటీ తీర్మాణం ద్వారా ఎస్టిమేషన్ వేసి అవసరమైన నిధుల కొరకు అప్లోడ్ చేస్తే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అన్ని పాఠశాలలో ఎస్ఎమ్ఎఫ్ ఖాతాలో జమ అవుతుం దని దానిని వినియోగించుకోవాలన్నారు. ఎస్టీఎమ్ఎస్ యాప్ వినియోగంపై నోడల్ పర్సన్ ఎం.రాజు హెచ్ఎంలకు అవగాహన కల్పించారు ఈఅవగాహన సమావేశంలో స్థానిక ఆదర్శ పాఠవాల ప్రిన్సిపాల్ రెడ్డిప్రదీప్, నోడల్హెచ్ఎం వై.వి.రమణ, మండలంలోని నాడు-నేడు ఫేజ్1, 3 పాఠశాలల హెచ్ఎంలు, సీఆర్పీలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలపై దష్టిసారించాలిః ఎంపీపీ

కలకడ, నవంబరు 24 ప్రభాతవార్తః



సమస్యలపై దృష్టి సారించి వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఎంపీపీ శ్రీదేవి రవికుమార్ సిబ ందిని ఆదే శించారు. మండలంలోని బాటవారి పల్లె పంచాయతీ సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిబ్బంది సకాలంలో సమయానికి ప్రజల సమస్యలపై దష్టిసారించాలన్నారు. ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర సీఎం జగన్మోహన్రెడ్డి ప్రవేశపె డుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి నిజాయతీగా పని చేసి రాష్ట్రానికి జిల్లాకు,మండలానికి మంచిపేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ ంది పాల్గొన్నారు.

## ఏబివిపి జిల్లా విభాగ్ టెక్నికల్ కన్వీనర్గా హర్షవర్ధన్

మదనపల్లెక్రైం, నవంబర్ 24 ప్రభాతవార్త:

ఏబివిపి ఆధ్వర్యంలో ఈనెల 19,20వ తేదీల్లో రాయచోటి జరిగిన కడప విభాగం సమావేశంలో రాయచోటి కడప జిల్లాల విభాగ్ టెక్నికల్ సెల్ కన్వీనర్గా హర్షవర్ధన్, రాయచోటి జిల్లా కన్వీనర్గా నాగిరెడ్డి, మదనపల్లె బాగ్ కన్వీనర్గా గౌతంరెడ్డిలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా హర్షవర్ధన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి ఇస్తూ బాధ్యత ఇచ్చినందుకు జిల్లాశాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

## ముస్లిం మైనార్టీలు వాస్తవాలు గ్రహించండి

కడప ఏడురోడ్లు, నవంబరు 24, ప్రభాతవార్త:



మైనార్టీల సంక్షేమం కోసం వైసిపి ప్రభుత్వం గత మూడున్నర కాలంలో దాదాపు రూ. 20వేల కోట్లు ఖర్చు చేసినట్లు ప్రకటించడంపై ముస్లిం మైనార్టీలు వాస్తవాలు గ్రహించాలని టీడీపీ ఇన్ఛార్జి వి.ఎస్.అమీర్ బాబు అన్నారు. గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో విలే కరుల సమావేశంలో మాట్లాడుతూ నవరత్నాల పథకాల ద్వారా లబ్ధిదారులకు అందజేస్తే అది అన్ని వర్గాల ప్రజలకు అందజేస్తున్న పథకం కాబట్టి ప్రత్యేకంగా మైనార్టీ పథకంగా మైనార్టీల కోసమే ఖర్చు పెట్టినట్లుగా ప్రకటించుకోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇక రాష్ట్ర వక్ఫ్ సంస్థ అధికారుల పనితీరుపై స్వయానా రాష్ట్ర మైనార్టీ కమిషన్ ఛైర్మన్ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసి ఫిర్యాదు లపై వక్ఫ్ సంస్థలలోని భూ కబ్జాలపై వచ్చిన ఫిర్యాదులపై అధికారులు స్పందిం చడం లేనందున సీబీసీఐడీతో దర్యాప్తు చేయించాలని సూచన చేస్తూ పత్రిక ప్రకటన ఇచ్చారంటే ఇక సామాన్యుడి పరిస్థితి ఎలా ఉందో గమనించాలన్నారు. ఉర్దూను రాష్ట్రంలో 2వ అధికార భాషగా ప్రకటించి చట్టం చేసి ప్రభుత్వం ఉత్త ర్వులు జారీ చేసి 8 నెలలు అయినా ఖాతరు చేసి అమలు చేసే నాథుడు లేర న్నారు. సమావేశంలో టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, నగర మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఇమ్రాన్, షేక్ చాంద్బాషా పాల్గొన్నారు.

## ఉక్కు ఫ్యాక్టరీకై పాదయాత్ర

కడప ఏడురోడ్లు, నవంబరు 24, ప్రభాతవార్త:



కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టాలని కన్య తీర్థం నుంచి కడప కలెక్ట రేట్ వరకు పాదయాత్ర 9 నుంచి 13 వరకు రాష్ట్ర సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామ కృష్ణ ఆధ్వర్యంలో జరుగుతుందని మహిళా సమాఖ్య నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బషీరున్నీసా మహిళా నాయకులు విజయ పద్మకుమారి, మాబుజాన్, విజయమ్మ, రమణమ్మ, లత, రామలత, మహిళలంతా పాదయాత్రలో పాల్గొంటారని బషీరున్నీసా తెలిపారు. ఉద్యమానికి సహకరించాలని మహిళా సమాఖ్యగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## ఖర్చు, చేసిన నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

కడప ఏడురోడ్లు, నవంబరు 24, ప్రభాతవార్త:




ముస్లిం మైనార్టీలకు కేటాయించిన నిధులు దేనికి ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు కేసీ బాదుల్లా, నగర కార్యదర్శి మైనుద్దీన్, జిల్లా సహాయ కార్యదర్శి గౌస్ అన్నారు. గురువారం స్థానిక వాచ్మెన్ భవనం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉర్దూ స్కూళ్లలో మౌళిక వసతులు, విద్యార్థులు సరిపడా ఉపాధ్యాయులను కేటాయించిన దాఖలాలు లేవన్నారు. సీఎం జగన్ సవతి తల్లి ప్రేమను చూపిస్తు న్నారన్నారు. టీడీపీ హయాంలో పవిత్రమైన హజ్హౌస్ రూ.80కోట్లతో నిర్మిస్తే మూడున్నర సంవత్సరాల వ్యవధిలో ఒక్క రూపాయి కేటాయించకుండా ప్రారం భించకపోవడం మూలంగా నేడు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా, కుక్కలు, పందులు తిరిగే ఒక పాత భవనంలా మార కుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. దుల్హన్ పథకం కోసం రూ.లక్ష ఇస్తామని మూడున్నర సంవత్సరాల వ్యవదిలో రూపాయి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. కోట్లాది రూపాయలు విలువ చేసే వక్ఫ్బోర్డుకు సంబంధించి గత మూడు సంవత్సరాల కాలంలో సెంటు భూమిని కూడా రక్షించ లేదని ఆరోపించారు.

## ఉద్యోగోన్నతి, బదిలీ సహజం



కడప లీగల్, నవంబరు 24, ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగు లుగా పని చేస్తున్న ప్రతి ఒక్కరికి వారి వారి విద్యార్హత, సర్వీసు బట్టి ఉద్యోగో న్నతి, బదిలీ సహజమేనని న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు రామలింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి కెనెడీలు అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న న్యాయ వాదు ల సంఘం సమావేశ మందిరంలో గురువారం సాయంత్రం ఉద్యోగోన్నతి పొంది వివిధ న్యాయస్థానాలకు బదిలీ అయిన షేక్ పెద్ద ఖాసీం, ప్రదీప్కుమార్లకు న్యాయవాద సంఘం సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జీగా పని చేస్తున్న షేక్ పెద్దఖాసీం ఉద్యోగో న్నతి కల్పించి నూజివీడు సబ్కోర్టుకు బదిలీ చేయడం, జిల్లా కోర్టులో ఉన్న మొబైల్ కోర్టు జడ్జీగా పని చేస్తున్న ప్రదీప్కుమార్కు ఉద్యోగోన్నతి కల్పించి కడప జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న అదనపు సీనియర్ సివిల్ జడ్జీగా బదిలీ చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో జిల్లా జడ్జీ సోలమన్రాజు, మొదటి అదనపు జడ్జీ సీఎస్మూర్తి, ఫ్యామిలీ కోర్టు ఇన్ఛార్జి జడ్జీ అహ్మద్, 4వ అదనపు జిల్లా జడ్జీ గీతాదేవి, ఇతర న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రబీ వేరుశనగ విత్తనాలు సద్వినియోగం చేసుకోండి



బి.కొత్తకోట, నవంబర్ 24, ప్రభాతవార్త

మండలంలోని వ్యవసాయ బోర్లు ఉన్న రైతులు రబీ వేరుశనగ పంటకు సబ్సిడీ విత్తన కాయలు సద్వినియోగం చేసు కోవాలని ఆర్బికే చేర్మెన్ అనిత సంజీవ రెడ్డి, సింగిల్ విండో చేర్మెన్ అమర్నాథ్ పిలుపు నిచ్చారు. గురువారం రైతు భరోసా కేంద్రంలో సబ్సిడీ వేరుసెనగ విత్తనకాయల పంపిణీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించి కె 6 విత్తన కాయలు మంచి దిగుబడి వస్తాయని సూచించారు. కార్యక్రమంలో జడ్పిటిసి రామచంద్రయ్య, నగీన, ఎస్ ఎస్ ఫయాజ్, ఇంచార్జ్ వ్యవసాయ అధికారి ప్రేమలత, ఆర్బికే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సచివాలయ భవనం ప్రారంభించనున్నఎమ్మెల్యే

పెద్దతిప్ప సముద్రం, నవంబర్ 24, ప్రభాతవార్త

తంబళ్లపల్లి నియోజకవర్గంలోని పిటిఎం మండలానికి చెందిన కాట్నగల్లు గ్రామానికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పర్యటిస్తున్నట్లు గురువారం స్థానిక సర్పంచ్ సందీప్ రెడ్డి తెలిపారు. నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం. రైతు భరోసా కేంద్రం. వెల్ నెస్ సెంటర్ ను శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుందని కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు. అధికారులు. వైసిపి నాయకులు కార్యకర్తలు. హాజరు కావాలని సర్పంచ్ సందీప్ రెడ్డి తెలిపారు.

## నారాలోకేష్తో భేటీ అయిన పుత్తా లక్ష్మీరెడ్డి

కమలాపురం, నవంబరు 24, ప్రభాతవార్త:



టీడీపీ యువ నాయకులు పుత్తా లక్ష్మీరెడ్డి తన అనుచరగణం, స్నేహితులతో ప్రొద్దుటూరు, జమ్మలమడుగు యువకులతో కలిసి ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఆరా తీసినట్లు తెలిసింది. నారా లోకేష్ పాదయాత్రపై చర్చించడం జరిగినట్లు తెలిపారు.

## గ్రామోత్సవాల్లో సాయినాథ్ శర్మ

కమలాపురం, నవంబరు 24, ప్రభాతవార్త:



పట్టణంలోని సొసైటీ కాలనీ శ్రీఅయ్యప్ప స్వామి వారి ఆలయం పెద్దచెప్పలి గ్రామోత్సవం సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో అభిషేకంలో పాల్గొని ప్రత్యేక పూజలను తెలుగునాడు ప్రజా సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కాశీభట్ల సత్య సాయినాథ్శర్మ నిర్వహించారు. తదనంతరం ఆయనకు వేదపండి తులుచే వేద ఆశీర్వచనం చేసి ఘనంగా సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

కమలాపురం, నవంబరు 24, ప్రభాతవార్త:



బ్రాహ్మణవీధిలో పిచ్చి ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారి దర్శనం చేసుకొని అక్కడే ఆలయం వద్ద రూ. 13లక్షలతో సీసీ రోడ్డుకు భూమి పూజ పనులను ఎమ్మెల్యే రవీంద్రనాథ్రెడ్డి ప్రారం భించారు. కార్యక్రమంలో ఆర్వీఎస్ఆర్ మార్కెట్యార్డ్ ఛైర్మన్ పుల్లారెడ్డి, మున్సిపల్ వైస్ఛైర్మన్ సాదిక్, పార్టీ మండల అధ్యక్షుడు ఉత్తమారెడ్డి, హిదయతుల్లా, ఇర్ఫాన్, కార్పొరేషన్ డైరెక్టర్ గఫార్, రఘునాథ్రెడ్డి పాల్గొన్నారు.

## వైసీపీ, టీడీపీ దొందూ దొందే

– కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ రాష్ట్ర వైస్ఛైర్మన్ పి.అక్రమ్



కడప ఏడురోడ్లు, నవంబరు 24, ప్రభాతవార్త:

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ముస్లింలు సాంప్రదాయంగా ధరించే టోపీలు నెత్తిన పెట్టుకొని తీరా అధికారంలో వచ్చిన తరు వాత అదే టోపిని ముస్లింల నెత్తిన పెట్ట డం అధికార, ప్రతిపక్ష పార్టీలైన వైసీపీ టీడీపీలకు ఆనవాయితీగా మారిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ వైస్ ఛైర్మన్ పి.అక్రం ఒక ప్రకటనలో విమర్శించారు. మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేసింది తామంటే తామే అంటూ ఇరు పార్టీలు ప్రకటించుకోవడం హాస్యాస్పదం గా ఉందన్నారు. రాష్ట్రంలో ముస్లింలు రాజకీయ వెనకబాటు తనానికి నిద ర్శన మన్నారు. భారతీయ జనతా పార్టీతో ప్రత్యక్షంగా ఒకరు, పరోక్షంగా ఒకరు పొత్తు కోసం పాకులాడుతూ బీజేపీ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన ప్రతి వివాదాస్పద బిల్లు లకు పోటా పోటీపడి మద్దతు తెలుపుతున్న రాష్ట్ర అధికార, ప్రతిపక్ష పార్టీలు ముస్లిం సంక్షేమ ఛాంపియన్లు అని ప్రకటించుకుంటే నమ్మే స్థితిలో ముస్లిం సమాజం లేదన్నారు.

## ముస్లిం మైనార్టీలకు ఒరిగిందేమీ లేదు

కడప ఏడురోడ్లు, నవంబరు 24, ప్రభాతవార్త:



టీడీపీ అధికారంలో ముస్లిం మైనార్టీలకు అమలు చేసిన పథకాలలో వైసీపీ పాలనలో ఏ ఒక్క పథకం అమలైన దాఖలాలు లేవని టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు జిలానీబాషా అన్నారు. గురువారం తమ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు మైనార్టీలకు విదేశీ విద్య, చిన్న వ్యాపారుల రుణాలు, దుల్హన్ పథకం, రంజాన్ తోఫా లాంటి పథకాలు అమలు చేశారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు అవుతున్నా ఏ ఒక్క పథకం అమలు చేయలేక విఫలమైందన్నారు. నవ రత్నాల అమలులో అందరితో పాటు ఇస్తున్నారే తప్ప ఎన్నికల హామీలతో ఏ ఒక్కటి అమలు చేయలేకపోయా రన్నారు. ముస్లిం మైనార్టీల సంక్షేమ ప్రకటనలకే పరిమితమయ్యిందన్నారు.

## హోంగార్డు కుటుంబానికి చెక్కు అందజేత

కడప క్రైం, నవంబరు 24, ప్రభాతవార్త:



పులివెందుల పోలీసుస్టేషన్లో డ్రైవర్గా విధులు నిర్వర్తిస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన హోంగార్డు ఎస్.బాబాఫక్రుద్దీన్ (హెచ్జీ 820) కుటుంబానికి రూ.10లక్షలు ప్రమాద బీమా మొత్తాన్ని చెక్కు రూపంలో ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ జిల్లా పోలీసు కార్యాలయంలో బాబా ఫక్రుద్దీన్ సతీమణి షేక్ షమీంకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హోంగార్డు కుటుంబానికి అండగా ఉంటామని వారి కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. హోంగార్డు రోడ్డు ప్రమాదంలో అకాల మరణం పొందడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో హెచ్-1 జూనియర్ అసిస్టెంట్ అరుణ, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్య క్షుడు సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంకర్, జిల్లా జాయింట్ సెక్రటరీ రఘునాథ్రెడ్డి, ఈసీ మెంబర్ ఏప్రిన్, సభ్యులు ఓబుల్రెడ్డి పాల్గొన్నారు.

## ఎల్హెచ్ఎంఎస్ యాప్తో దొంగతనాలకు చెక్ : డీఎస్పి



కడప క్రైం, నవంబరు 24, ప్రభాతవార్త:

నగరంలోని ప్రజలు జిల్లా పోలీసు శాఖ ఉచితంగా అందిస్తున్న లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం (ఎల్హెచ్ఎంఎస్) యాప్ సేవలను సద్వినియోగం చేసుకోవ డం ద్వారా దొంగతనాలను అరికట్టేందుకు సహకరించాలని కడప డీఎస్పీ బి.వెంకటశివారెడ్డి సూచించారు. మొబైల్ ఫోన్ ద్వారా ఇంట్లో పరిస్థితిని వీక్షించ వచ్చని పోలీసు స్టేషన్ల ద్వారా నిఘా ఉంచి దొంగలు ఇంట్లోకి ప్రవేశిస్తే ఇట్టే పట్టేసే అవకాశం ఉందన్నారు. ఎవరైనా ఇంటికి తాళం వేసి ఊరెళ్లే ముందు సమాచారాన్ని పోలీసులకు అందజేస్తే ఇంటికి రక్షణగా పోలీసులు ఉంటారని, మీరు ఎక్కడున్నా ఇంటిని గమనించవచ్చన్నారు. ఈ యాప్ ద్వారా పోలీసు సేవలను ఉపయోగించుకోవాలని ఇంట్లోని విలువైన వస్తువులకు రక్షణ కల్పించుకోవా లన్నారు. ప్రజలందరూ సహకరిస్తే దొంగల ఆటలను సులువుగా అరికట్టవచవచ్చని తెలిపారు.

## హెచ్ఐవి, టీబీ, సుఖవ్యాధులపై అవగాహన

పెద్దతిప్ప సముద్రం, నవంబర్ 24, ప్రభాతవార్త



మండలంలోని కాట్నగల్లు గ్రామంలో గురువారం రాష్ట్ర నియంత్రణ సహకారంతో కృషి సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు ప్రత్యేకించి ప్రజల్లోకి ఈ వ్యాధి ఎలా సక్రమిస్తుంది వీటి లక్షణాలు ఎలా ఉంటాయి వ్యాధికి సంబంధించి నివారణ మార్గాలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు చేయించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ సందీప్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని హెచ్ఐవి.టీవీ వ్యాధులతోపాటు మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని తమ తమ ఇండ్ల పక్కన పరిసర ప్రాంతాలలో శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యమే తమ హక్కుగా భావించి సుఖ వ్యాధులతో తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసులు, సంస్థ ఓ ఆర్ డబ్ల్యు జి. భారతి. విహెచ్ఎస్ సిబ్బంది. హేమావతి, శాంతి కుమారి పాల్గొన్నారు.

# రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతి

బద్వేలు అర్బన్, నవంబరు 24 ప్రభాతవార్త :



రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో తెలుగు పౌరుష వీరుడు, రెడ్డి ముద్దుబిడ్డ ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి 216వ జయంతి సందర్భంగా బద్వేలు రెడ్డి సేవా సంఘం కార్యాలయంలో గురువారం వారికి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్డి సేవా సంఘం అధ్యక్షులు గంగసాని సాంబశివా రెడ్డి మాట్లాడుతూ కర్నూలు జిల్లా కోయలకుంట్ల తాలూకాలోని రూపన గుడి గ్రామంలో పెద్ద మల్లారెడ్డి, నీలమ్మ దంపతుల కుమారుడైన నరసింహా రెడ్డి బ్రిటీష్ వారి దుష్ట పాలనను ఎదురించి తిరుగబాటు చేసిన తెలుగు వీరుడు ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి అని కొనియాడారు. బ్రిటీష్ ప్రభుత్వం వారి పాలెగాళ్ళ ఆస్థులపై, మాన్యాల పై కన్నేసి వాటిని ఆక్రమించుకునే ఉద్దేశ్యంతో ఉన్నపుడు తిరుగుబాటు చేసిన వీరుడు నరసింహారెడ్డి అని ప్రశంసించారు. అనంతరం వారి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉయ్యాలవాడ నరసింహా రెడ్డిలా ప్రతి ఒక్క పౌరుడు చైతన్యవంతులు కావాలన్నారు. కార్యక్రమంలో రెడ్డి సేవా సంఘం ఉపాధ్యక్షులు పెద్దిరెడ్డి చెన్నకృష్ణారెడ్డి, నాగేండ్ల వెంకట సుబ్బారెడ్డి, కార్యదర్శులు గంగసాని జయసుబ్బారెడ్డి, కాకర్ల నరసింహా రెడ్డి, ఓబుల్ రెడ్డి, మునిరెడ్డి, కోశాధికారి బోవిళ్ళ నందగోపాల్ రెడ్డి, సభ్యులు మాదు నాగసుబ్బారెడ్డి, వర్దిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పలువురు రెడ్డి సేవా సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పీహెచ్‌సీని తనిఖీ చేసిన జాయింట్ డైరెక్టర్

దువ్వూరు, నవంబరు 24, ప్రభాతవార్త:



స్థానిక పీహెచ్‌సీని జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం జాయింట్ డైరెక్టర్ డా.దేవసాగర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగంగా ఈనెల 15 నుంచి మొదలైన స్పర్శ లేని పొడలు, మచ్చలు గుర్తించి సర్వే జరిగే విధానాన్ని పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులు, రిపోర్టులు తనిఖీ చేసి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. స్పర్శ లేని పొడలు, మచ్చలు ఉంటే దాచకుండా వైద్య సిబ్బందిని సంప్రదించాలని వ్యాధి నిర్ధారణ తరువాత 6 నుంచి 12 నెలలు బహుళ ఔషధ మందులు వాడితే వ్యాధి నయం అవుతుందన్నారు. దీనివలన అంగవైకల్యం నుంచి నివారణ పొందవచ్చన్నారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.షేక్ ఖాదర్ వల్లి, డా.మనోహర్, వైద్యసిబ్బంది శివరామయ్య, అనితా కుమారి పాల్గొన్నారు.

# భూములు పరిశీలించిన ఆర్డీవో

దువ్వూరు, నవంబరు 24, ప్రభాతవార్త:



మండల పరిధిలోని దువ్వూరు, నేలటూరు గ్రామ రెవెన్యూ పొలాల్లో ఇద్దరు వ్యక్తులకు చెందిన భూములు జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు గురువారం పరిశీలించారు. ప్రస్తుతం ఈ భూములు వ్యవసాయ పరంగా ఉండడంతో వాటిని వాణిజ్య పరంగా దరఖాస్తు చేయగా వాటిని ఆర్డీవో పరిశీలించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఇటీవల కార్యాలయ ఆధునీకరణకు మంజూరైన నిధులు సక్రమంగా వినియోగించుకోవాలని, అవసరమైన చోట్ల మరమ్మతులు చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామాల వారీగా రెవెన్యూ అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో తహసీల్దారు రమాకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతో క్షయవ్యాధి దూరం

వేంపల్లె, నవంబరు 24, ప్రభాతవార్త :



పౌష్టికాహారం తీసుకోవడం వల్ల క్షయవ్యాధి దూరం అవుతుందని వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ అధికారిణి డాక్టర్ మల్లేశ్వరమ్మ తెలిపారు. గురువారం ప్రభుత్వ ఆసుపత్రి నందు దాతల సహకారంతో క్షయవ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా టీబీ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అలాగే వ్యాధి నివారణకు సమతుల్య ఆహారంతో పాటు క్రమం తప్పకుండా మందులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ వైద్యనాథ్, హెడ్ నర్స్ జ్యోతి, నాగమణి, సూపర్‌వైజర్లు లక్ష్మితేజ, కుమార్, ల్యాబ్ టెక్నీషియన్స్ శశికళ, విజయదాస్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఏసీ డాల్ఫిన్ బస్సు సర్వీసులు ప్రారంభం

పులివెందుల, నవంబరు 24, ప్రభాతవార్త :

పులివెందుల ఆర్టీసీ డిపో నుండి నేటి నుండి డాల్ఫిన్ ఏసీ బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు డీఎం ఉమామహేశ్వర్‌రెడ్డి తెలిపారు. గురువారం పులివెందులలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పులివెందుల నుండి తాడిపత్రి మీదుగా హైదరాబాదుకు బస్సు సర్వీసు నడుపుతున్నట్లు తెలిపారు. వారం రోజుల్లో కడప మీదుగా విజయవాడకు కూడా బస్ సర్వీసు నడుపుతామన్నారు. హైదరాబాదు నుండి చివరి పాయింట్ అయిన బీహెచ్‌ఈఎల్ వరకు ఆన్‌లైన్ ద్వారా రిజర్వేషన్ చేయించుకుంటే రూ.1358, ఆఫ్‌లైన్ ద్వారా అయితే రూ.1300 చెల్లించాల్సి ఉంటుందన్నారు. అలాగే విజయవాడకు ఆన్‌లైన్ ద్వారా రిజర్వేషన్ చేయించుకుంటే రూ.1370, ఆఫ్‌లైన్ అయితే రూ.1320 చొప్పున ప్రయాణికులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వి నియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# దినదిశ కార్యక్రమానికి హాజరయిన మాజీ ఎమ్మెల్యే

చిన్నమండెం.నవంబర్ 24 ప్రభాతవార్త



బోనమల పంచాయతీ పొలిమేరపల్లెకు చెందిన జి.చెన్నకేశ్వర రెడ్డి తల్లి దిన దిశ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.కార్యక్రమంలో చిన్నమండెం మండల అధ్యక్షులు బెల్లం నరసింహారెడ్డి, బడుగు వాసుదేవుడు, బాబురెడ్డి, పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా సైన్స్‌ఫేర్

రాయచోటి టౌన్.నవంబర్ 24 ప్రభాతవార్త



రాయచోటి పట్టణంలోని నేతాజి సర్కిల్ వద్ద గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల స్థాయి సైన్స్ ఫేర్‌ను దిగ్విజయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో పలు ప్రాజెక్ట్‌లను విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించడం జరిగిందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్ట్‌లను పరిశీలించి వారికి ప్రథమ, ద్వితియ, తృతియ బహుమతులతో విద్యార్థులను ప్రోత్సహించడం జరిగింది. పాఠశాలలో ప్రాజెక్ట్‌ల ప్రదర్శన వలన విద్యార్థులలో శాస్త్రీయ దృక ్పదం పెంపొందుతుందన్నారు. అనంతరం అన్నమయ్య జిల్లా పిఆర్‌టియు అద్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ సైన్స్ ఎగ్జిబిషన్‌ల వలన విద్యార్థులలో సైన్స్ సబ్జెక్ట్ పట్ల ఆసక్తి పెరుగుతుందని తద్వారా అబ్దుల్‌కలాం వలే భావి భారత శాస్త్రవేత్తలు తయారు కావడానికి ఈ సైన్స్ ఫేర్‌లు దోహదపడుతాయన్నారు.కార్యక్రమంలో విద్యార్థులు, సైన్స్ ఉపాద్యాయులు ఖాదర్‌బాష, తౌఫిక్‌అలీ, సీనియర్ ఉపాద్యాయులు రాజా, ఫణీంద్ర, హాసీం, ఉపాద్యాయిని, ఉపాద్యాయులు, భోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిన తనిఖీ కొరకు జాబితాలు సిద్ధంగా ఉంచండి

చిన్నమండెం.నవంబర్ 24 ప్రభాతవార్త



మండలంలో వ్యవసాయ శాఖలో జరగనున్న సామాజిక తనిఖీకి జాబితాలను ఆర్బికేలలో సిద్ధంగా ఉంచాలని జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ పేర్కొన్నారు. ఆమె గురువారం మండలంలోని వండాడి గ్రామం ఆర్బికేని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పావలా వడ్డి పంట రుణాలు 2020-21 రబీ జాబితాలను ఆర్బికేలలో సిద్ధంగా ఉంచాలన్నారు. అదే విధంగా ఇ-క్రాఫ్ అక్నాలజిమెంట్ అందరు రైతులకు ఇచ్చి వారి వద్ద సంతకాలు చేయించు కోవాలన్నారు. రైతులకు అందుబాటులో ఆర్బికేలో ఎరువులు ఉంచాలన్నారు. ప్రతిరోజు కియోస్క్ ను ఒడిచేసి ఇంటర్నెట్ కనెక్ట్ చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో ఏడిఏ శ్రీలత, ఏవో గీత, వండాడి ఆర్బికే ఇన్‌చార్జ్ శాంతకుమారి, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామవార్డు సచివాలయాల పనితీరు మెరుగుపడాలి

లక్కిరెడ్డిపల్లి.నవంబర్ 24 ప్రభాతవార్త



గ్రామ వార్డు సచివాలయాలలో పని చేస్తున్న అధికారులు తమ పని తీరు మెరుగుపడాలని అన్నమయ్య జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి మనోహరరాజు పేర్కొన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లిలోని ఎంపిడివో కార్యాలయంలో సందర్శించి గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగులకు సమావేశం నిర్వహిం చారు. గ్రామాలలో ఉండే రైతులు ప్రజల సమస్యలపైన వార్డు సచివాలయ ఉద్యోగులను వెంటనే స్పందించాలన్నారు. ప్రతి పాఠశాలలో ఆధార్ ఎన్‌రోల్‌మెం ట్ ఏర్పాటు చేసి విద్యార్థుల ఆధార్ అప్డేట్ పూర్తి చేయాలన్నారు. తరువాత లక్కిరెడ్డిపల్లె గ్రామ సచివాలయం 1,2 పరిశీలించి ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలు గురించి సచివాలయాల ఉద్యోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం జరుగుతున్న సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ సర్వే గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అలాగే ఆయుష్మాన్ భారత్ కార్డుల సర్వే గురించి వాలంటీర్‌లకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.వెంకటరమణారెడ్డి, ఈవోపిఆర్‌డి పట్నాయక్, పంచాయతీ కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నాలుగు లైన్‌ల రహదారికి భూసేకరణ వేగవంతం చేయాలి

రాయచోటి.నవంబర్ 24 ప్రభాతవార్త



జిల్లాలో నిర్మిస్తున్న జాతీయ రహదారి 71లో బాగంగా మదనపల్లె నుంచి పీలేరు వరకు నాలుగు లైన్‌ల రహదారి నిర్మాణంకు సంబంధించి భూసేకరణకు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ సంబందిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఆయన మాట్లాడుతూ ఈ రహదారికి సంబంధించి భూసేకరణ వేగవంతం చేయాలని, ఇప్పటి వరకు ఎంత భూసేకరణ జరిగింది, ఇంకా ఎంత జరగాల్సి ఉంది, పరిహారం చెల్లింపు, డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ల జారీ తదితర అంశాలపై కలెక్టర్ ఆరాదీశారు. వాయల్పాడు మండలంలోని చింతపర్తి, గండబోయనపల్లి, తాటికుంటపల్లి, కలికిరి మండలంలోని కలికిరి, కెఆర్‌పల్లి, కొర్లకుంట, పాతిగడ్డ, మదనపల్లి మండలంలోని సిటిఎం, కాశీరావుపేట, పోతబోలు, కొత్తవారిపల్లి, పీలేరు మండలంలోని బిఎంపల్లి, దొడ్డిపల్లి, గుండ్రేవుపల్లి, పీలేరు, వేల్పుల బైలు గ్రామాలలో మొత్తం 1921 మంది పట్టాదారులకు సంబందించి 466.88 ఎకరాల భూసేకరణ చేయడం జరిగిందన్నారు. ఇందుకు సంబందించి ఇప్పటి వరకు 1181 మంది పట్టాదారులకు సంబందించిన 274.14 ఎకరాల భూమికి నష్టపరిహారం చెల్లించడం జరిగిందన్నారు. మిగిలిన 740 మందికి సంబందించిన 182.73 ఎకరాల భూమికి పరిహారం చెల్లించాల్సి ఉందన్నారు. భూ సేకరణ ప్రక్రియలో పురోగతి కనిపించాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఏఐపిడి హరిక్రిష్ణ, భూసేకరణ తహశీల్దార్‌లు విఆర్‌వోలు ఎన్‌హెచ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూటర్‌ను ఢీకొన్న కారు

## -ప్రమాదంలో మృతిచెందిన సిఆర్‌పి



రామాపురం.నవంబర్ 24 ప్రభాతవార్త

వేంపల్లి రాయచోటి ప్రధాన రహదారిలోని రామాపురం మండలం కుమ్మరపల్లె సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు స్కూటర్‌ను ఢీకొని నాగేంద్ర యాదవ్ అనే వ్యక్తి మృతిచెందినట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. పోలీస్‌లు కథనం మేరకు వివరాలు ఇలా.... లక్కిరెడ్డిపల్లె మండలం విద్యాశాఖ కార్యాలయంలో సిఆర్‌పిగా పనిచేస్తున్న నాగేంద్ర యాదవ్ లక్కిరెడ్డిపల్లె నుంచి రాయచోటికి ద్విచక్రవాహనంలో వెళుతుండగా మార్గ మధ్యలోకి కుమ్మరపల్లె సమీపంలోకి రాగానే పాండిచ్చేరి నుంచి వేంపల్లెకు వెళ్లన్న కారు స్కూటర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో నాగేంద్రకు తీవ్రగాయాలవ్వడంతో 108 సహాయంతో రాయచోటి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మరణించినట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్‌లు తెలిపారు.

# నాణ్యమైన విద్యకు బోధనలో నూతనత్వం అవసరం

రాయచోటి.నవంబర్ 24 ప్రభాతవార్త



తరగతి బోదనలో ఉపాధ్యాయుల నూతనత్వం అలవర్చుకోవడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య సమకూరుతుందని రాష్ట్ర విద్యాపరిశోధక శిక్షణా సంస్థ డైరెక్టర్ బండపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ సమగ్రశిక్ష సహకారంతో ఎస్సీ ఇఆర్టీ ఆద్వర్యంలో బోదన సాధనల ఆధారంగా తరగతి పరిశీలన అనే అంశంపై మాస్టర్ ట్రైనర్స్‌కు ఆరు రోజుల రాష్ట్ర స్థాయి శిక్షణా కార్యాక్రమం గురువారం విజయవాడలో ప్రారంభమయింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హజరయిన ఎస్సీ ఇఆర్టీ డైరెక్టర్ బండపల్లి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ తరగతి గతి బోదనబ్యాసనలో పరిశీలన పర్యవేక్షణ అనేది చాల కీలమైన అంశమన్నారు. తరగతి గది బోదన ఆహ్లాదకరంగా ఉండటానికి ఉపాద్యాయులు తమ విద్యార్థుల మద్య స్నేహపూర్వ సంబందాలు ఉండాలన్నారు. చర్చులు, కృత్యాల ద్వారా బోదన అభ్యాసన జరిగినప్పుడు విద్యార్థులలో జ్ఞాన సమపార్జన ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఇఆర్టీ నుంచి దేవిడ్, సోమశేఖర్, శారదాదేవి, శివకుమారి, సతీస్, రిసోర్స్ పర్సన్‌లు 26 జిల్లా నుంచి 250 మంది మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

# వ్యవసాయ, సహకార శాఖ శాఖల హార్టికల్చర్ అడ్వైజర్‌గా పుత్తా శివప్రసాద్‌రెడ్డి

కమలాపురం, నవంబరు 24, ప్రభాతవార్త:



కడప జిల్లా ఉద్యానవనశాఖ ప్రభుత్వ సలహాదారునిగా నియామక ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. వ్యవసాయం మరియు సహకర (హెచ్‌అండ్‌ఎస్)శాఖ జీఓ ఆర్టీ నెం.816 ఆర్డర్ ద్వారా ఏపీ ప్రభుత్వం పేరు మీద చీఫ్ కమిషనర్ ఆర్‌బీకేఎస్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య ద్వారా ఉత్తర్వులు వెలువడ్డాయి. దీంతో ఆయన అనుచరులలో అభిమానుల్లో ఆందోత్సహాలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి ప్రభుత్వ సలహాదారు పదవి ఇచ్చిన సీఎం జగన్, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఎంపీ అవినాష్‌రెడ్డిలకు, జిల్లా, రాష్ట్ర స్థాయి వైసీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ముస్లిం అభివృద్ధికి సిఎం జగన్ కృషి

## ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి

నందలూరు, నవంబరు 24 ప్రభాతవార్త



నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె గ్రామ పంచాయతి పరిధిలోని అరవపల్లె పంచాయతి కార్యాలయం సర్కిల్‌లో వక్ఫ్‌బోర్డు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన సయ్యద్ అమీర్‌ను మండల ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి శాలువ, పూల మాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లింల అభివృద్ధికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. అనంతరం అమీర్ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్లికార్జునరెడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి ఈ పదవి బాధ్యతలను అప్పగించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సాయశక్తుల కృషి చేసి ప్రజాసేవలో అందరికి అందుబాటులో ఉంటానన్నారు. ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో మైనార్టీలు, వైఎస్‌ఆర్‌సిపి కార్యకర్తలు పెద్దఎత్తున బానాసంచ పేల్చి అమీర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు కలిముల్లాఖాన్, దర్గా కమిటి ఛైర్మన్ ఎజిపి షమివుల్లాఖాన్, హిమగిరినాథ్, నడివీధి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతంగా బౌద్ధారామాలు

నందలూరు, నవంబరు 24 ప్రభాతవార్త



నందలూరు మండలం ఆడపూరు గ్రామ పంచాయతి పరిధిలోని బౌద్ధారామాల ఆశ్రమాన్ని టూరిజం మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్‌ప్రసాద్, డిపార్టుమెంట్ మేనేజర్ పుష్పరాజ్, జిల్లా టూరిజం ఆఫీసర్ నాగభూషణంలతో కలిసి ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి పర్యటించారు. బౌద్ధారామాలు ఏర్పాటు చేసిన వాటి ప్రారంభానికి నోచుకోలేదని, ఎంతో ఖర్చు పెట్టి వీటిని నిర్మించినప్పటికి వీటి వాడుకలో టూరిజంశాఖవారు అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి టూరిజంశాఖ డైరెక్టర్‌కు తెలియజేశారు. బౌద్ధమత ప్రచారానికి ఆనవాళ్లు ఉన్న ఈ ప్రాంత ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని ఇక్కడ బౌద్ధ ఆశ్రమాన్ని నెలకొల్పడం జరిగింది. అయితే అది ప్రారంభానికి నోచుకోక అసాంఘిక కార్యక్రమాలకు నిలయమైందని అధికారులకు తెలిపారు. అందుకు స్పందించిన అధికారులు వీలైనంత త్వరలో ఈ ప్రదేశాన్ని బౌద్ధ ఆశ్రమంగా మార్చే ప్రయత్నం చేస్తామని, బుద్ధిష్ట సేవా సంఘాలతో మాట్లాడి దీని ప్రాముఖ్యతను చాటిచెప్పేలా చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సౌమ్యనాథస్వామిని దర్శించుకొన్నారు.కార్యక్రమంలో ఆడపూరు గ్రామ సర్పంచ్, మండల కోఆప్షన్ సభ్యులు, జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిమగల ఆలయం ఒంటిమిట్ట కోదండరామాలయం

## జడ్పీచైర్మన్ ఆమర్‌నాథ్‌రెడ్డి

ఒంటిమిట్ట నవంబర్ 24 ప్రబాతవార్త :



ఎంతో మహిమ కలిగిన ఆలయం ఒంటిమిట్ట కోదండరామాలయంఅని జెడ్పి చైర్మన్‌ఆకేపాటి ఆమర్‌నాద్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆకేపాడు నుంచి ఒంటిమిట్ట కోదండ రామాలయంకు పాదయాత్రగా వచ్చారు. ఈ పాద యాత్రకు రాష్ట్ర డైరెక్టర్ ఇరగంరెడ్డిసుబ్బారెడ్డి,ప్రముఖ కాంట్రాక్టర్, మ ండల వైకాపా నాయకుడు ముమ్మడి శ్రీధర్‌రెడ్డిలు ఘనస్వాగతం పలికారు. ఒంటిమిట్ట చెరువు కట్టనుంచి స్వాగతం పలికి దారిపోడువునా బాణా సంచా, పూలతో స్వాగతం పలికారు. జడ్పీచైర్మన్ తలనీలాలు సమర్పించి కోదండరామున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రావన్‌కుమార్, పవన్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ ధనుంజయలు స్వాగతం పలికి ఆలయ మర్యాదలు చేశారు. కోదండరాముని దర్శించుకుని తీర్ద ప్రాసాదాలు స్వీకరించారు. ఆయన మట్లాడుతూ కోదండరామాలయం దేశంలేనే చారితాత్మక దేవాలయంగా విరాజిల్లుతుందన్నారు. కార్యక్రమంలో రాజంపేట మున్సిపల్‌చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి, వైకాపా నాయకుడు చొప్పా ఎల్లారెడ్డి,ఎంపిడిఓ కుమారరంగయ్య,మండల సర్ప ం చ్‌లు కత్తి సుజాత, లక్ష్మినారాయణరెడ్డి, శివరాం, ఒబుల్‌రెడ్డి,మండల మైనారిటి నాయకుడు షేక్ ఆజంతుల్లా,కత్తి నరసింహాలు,సిగె బాస్కర్‌రెడ్డి, మల్లారెడ్డి, బాస్కర్‌రెడ్డి, మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇన్‌కంట్యాక్స్ అప్పీలేట్ నేషనల్ ప్రెసిడెంట్ జి.ఎస్. పన్నును కలిసిన షరీఫ్‌ఖాన్



కడప నవంబర్ 24, ప్రభాతవార్త

ఇన్ కమ్ ట్యాక్స్ అప్పీలేట్ ట్రిబ్యునల్ నేషనల్ ప్రెసిడెంట్ జి.ఎస్.పన్నును వైస్ ప్రెసిడెంట్ రాజ్ పాల్ యాదవ్‌ని గురువారం తిరుపతిలోని హెూటల్ ఫార్చ్యూన్ రిడ్జ్ నందు జరిగిన సమావేశంలో కలిసి ఘనంగా సన్మానించిన ఏపిటీపిసిఏ రాష్ట్ర అధ్యక్షులు పఠాన్. షరీఫ్ ఖాన్. అప్పీలేట్ ట్రిబ్యునల్ హైదరాబాద్ శాఖ నందు ఉన్న శాఖను తిరుపతి నందు ఏర్పాటు చేయదలచి అప్పీలేట్ ట్రిబ్యునల్ హైదరాబాద్ శాఖ క్యాంప్ ఆఫీసును తిరుపతి నందు ప్రారంభించడం జరిగింది. ఇన్ కమ్ ట్యాక్స్ అప్పీల్స్ ట్రిబ్యునల్ నందు ఫైల్ చేయవల్సి వచ్చినప్పుడు గతంలో హైదరాబాద్ లోని అప్పీలేట్ ట్రిబ్యునల్ ఆఫీసు నందు ఫైల్ చేయవల్సి వచ్చేది, రాయలసీమ లోని ఇన్ కమ్ ట్యాక్స్ అసేస్సిస్ కు ఇబ్బంది గా ఉన్నందున తిరుపతి నందు ఏర్పాటు చేయమని రాయలసీమ వ్యాప్తంగా ఉన్న ట్యాక్స్ ప్రాక్టీషనర్లు, సీఏలు అనేక రెప్రెసెంటేషన్ ఇచ్చిన తర్వాత, వాటిని పరిశీలించి నేడు తిరుపతిలో రాయలసీమలోని ఇన్ కమ్ ట్యాక్స్ కేసులను పరిష్కరించే విధంగా అప్పీలేట్ ట్రిబ్యునల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో తిరుపతిలోని ఇన్ కమ్ ట్యాక్స్ కమిషనర్లు, అడిషనల్ కమిషనర్లు, సీఏలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిటీపిసిఏ రాష్ట్ర అధ్యక్షులు పఠాన్. షరీఫ్ ఖాన్ అప్పీలేట్ ట్రిబ్యునల్ నేషనల్ ప్రెసిడెంట్ ను మరియు వైస్ ప్రెసిడెంట్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపిటీపిసిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్ర మౌళి గారు, తిరుపతి పట్టణ అధ్యక్షులు పద్మనాభం గారు, నాగభూషణం గారు, అన్నమయ్య జిల్లా ఈసి మెంబర్ మోపురి వెంకట సుబ్బయ్య గారు, కార్యవర్గ సభ్యులు ఇనుకోలు శివ పాల్గొన్నారు.

# సాదా సీదాగా మండల సమావేశం

దువ్వూరు, నవంబరు 24, ప్రభాతవార్త:



మండల పరిషత్ కార్యాలయంలో సభా భవనంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం సాదా సీదాగా ముగిసింది. ఈ సమావేశానికి ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి అధ్యక్షత వహించగా వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి తదితర కార్యక్రమాలు వివరించారు. మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అనేక పథకాలు అమలు చేస్తున్నామని, ఈ క్రాప్ నమోదు చేయడం వల్ల రైతులకు అధిక ప్రయోజనం ఉంటుందన్నారు.రబీ సీజన్‌కు గాను వచ్చే మంగళవారం నుంచి ఈ క్రాప్ జరుగుతుందన్నారు. మండలంలో 854 మంది రైతులకు రూ.27లక్షలు సున్నా వడ్డీ మంజూరైందని వారికి త్వరలో రైతుల ఖాతాలో జమ చేస్తామన్నారు. ఆర్‌బీకేల ద్వారా 510 టన్నులు రసాయనిక ఎరువులు విక్రయించామన్నారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల వల్ల తెగుళ్ల వస్తాయని సస్యరక్షణ చర్యలు పాటలించాలన్నారు. ఏపీవో రామచంద్రారెడ్డి మాట్లాడుతూ 2023-24కు గాను ఉపాధి హామీ ద్వారా పనుల గుర్తింపు కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. అలాగే ఉపాధి హామీ ద్వారా పక్కా గృహాలకు 90 దినాలకు సంబంధించి కూలీ అందజేస్తామన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో డిసెంబరు 1 నుంచి విద్యార్థులకు ఇచ్చే మెనూ ఛార్జీలు పెంచారని ఎంఈవో శివ జ్యోతి తెలిపారు. గృహ నిర్మాణశాఖ ఏఈ ఖాదర్ బాషా మాట్లాడుతూ మండలంలో 840 గృహాలు మంజూరు కాగా సుమారు 300 గృహాలు ప్రారంభించారని మిగతా వాటిని కూడా ప్రారంభించేలా అవగాహన కల్పించాలన్నారు. విద్య, ఆరోగ్య శాఖ, వ్యవసాయం, తాగునీరు, రెవెన్యూ, పశుసంవర్ధకశాఖ తదితర శాఖలపై సభ్యులు చర్చించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఏరువ కృష్ణయ్య, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అందరికీ వాటాలున్నాయ్...

## - అక్రమంగా రూ.కోట్లల్లో ఇసుక రవాణా

కడప, నవంబరు 24 ప్రభాతవార్త



అక్రమ ఇసుక రవాణాపై గురువారం వార్తా దినపత్రికలో ప్రచురితమైన కథనానికి జిల్లా కలెక్టర్ విజయరామరాజు స్పందించి అక్రమ రవాణాపై రెవెన్యూ, మైనింగ్ అధికారులకు తనిఖీ నిమిత్తం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు అధికారులు తనిఖీ చేసి అక్రమ రవాణా వాస్తవమేనని ధృవీకరించారు. వెదురూరు ఇసుక క్వారీ ఏర్పడినప్పటి నుంచి ఒకవైపు రైతులు, మరోవైపు ప్రజాప్రతినిధులు నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా దోచేస్తున్నారని తీవ్రస్థాయిలో నెత్తి నోరు కొట్టుకుని చెబుతున్నా ఏఒక్కరూ పట్టించుకున్న దాఖలాలు లేవు. గత మూడు సంవత్సరాలుగా నిర్విరామంగా వెదురూరు క్వారీ పేరుతో ఇసుకను తరలిస్తున్నారు. పరిసర ప్రాంతాల్లోని రైతులను బెదిరించి వారి పొలాల్లో అక్రమంగా దారులు వేసి పెద్ద పెద్ద యంత్రాలతో 24 గంటలు భారీ వాహనాలతో ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారనే ఆరోపణలు అనేకం. వెదురూరు ఇసుక రీచ్ పేరుతో రూ.2లక్షలకు 12.50 ఎకరాల విస్తీర్ణంలో కేవలం ఒక మీటర్ మాత్రమే ఇసుక తవ్వాలని ప్రభుత్వం జయ ప్రకాష్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు అనుమతులు ఇచ్చింది. అనుమతులు ఇచ్చిన అనతి కాలంలోనే ఒకటికి మూడింతలు ఇసుకను తరలించారు. తదనంతరంగత సంవత్సర కాలంగా చాపాడు మండలం వెదురూరు ఇసుక రీచ్ పేరుతో వారికి నిర్దేషించిన కోఆర్డినేట్స్ వద్ద కాకుండా కమలాపురం మండల రెవెన్యూ పరిధిలోని సంబటూరు, గంగవరం, విభరాపురం గ్రామాల సరిహద్దుల్లో ఇసుకను ఇష్టారీతిన అక్రమంగా తరలిస్తూనే ఉన్నారు. ఈ విషయమై సంబటూరు సర్పంచ్, టిడిపి జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి పలుమార్లు చాపాడు, కమలాపురం రెవెన్యూ అధికారులకు మరియు మైనింగ్, జువాలజీ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినా ఎటువంటి పరిష్కారం లేకపోవడంతో జిల్లా కలెక్టర్‌కు రెండు పర్యాయాలు స్పందనలో అర్జీలు ఇవ్వడంతో స్పందించిన ఆయన నేడు విచారణకు ఆదేశించారు. పరిశీలించిన రెవెన్యూ, మైనింగ్ అధికారులు తాము అనుమతి ఇచ్చిన చోట కాకుండా వేరేచోట తవ్వారని దానికి తామేమి చేయలేమన్న అధికారులు. ఇది తాము ఒక్కరే చేస్తున్న పని కాదని జయప్రకాష్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి ఆర్ఆర్ వారి నుంచి కడపకు చెందిన ఓ వైసీపీ బడా నేత అక్కడినుంచి ఎమ్మెల్యేకు ముడుపులు చెల్లిస్తున్నామన్న కాంట్రాక్టర్. ప్రతీ రోజూ రూ.6లక్షలు చెల్లించి ఇసుక తోలుతున్నామని పై స్థాయి నుండి క్రింది స్థాయి అధికారుల దగ్గర నుంచి ప్రజాప్రతినిధులకు అందరికీ మామూళ్ళు ఇస్తున్నామంటున్న కాంట్రాక్టర్. ఈ విషయమై పరిశీలించడానికి వచ్చిన అధికారులను మీడియా వివరణ కోరగా తాము మాట్లాడడానికి అధికారం లేదని చూడడానికి మాత్రమే వచ్చామని మొఖం చాటేశారు. జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని దండం పెట్టి వేడుకొంటున్న జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు ఎల్లారెడ్డి, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, రైతులు వేడుకొంటున్నారు.

# రాత్రి వేళల్లో గస్తీలు ముమ్మరం : సిఐ విశ్వనాధ్‌రెడ్డి



రైల్వేకోడూరు, నవంబరు 24 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలో రాత్రి వేళల్లో గస్తీని ముమ్మరం చేసినట్లు రైల్వేకోడూరు సిఐ ఎస్.విశ్వనాధ్‌రెడ్డి అన్నారు. ఇటీవల కాలంలో రాత్రివేళల్లో దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో తమ సిబ్బంది ద్వారా గస్తీని ముమ్మరం చేసినట్లు వారు తెలిపారు. ముఖ్యంగా రైల్వేకోడూరు మండలంలో రాత్రి వేళల్లో దొంగతనాలు జరగకుండా తమ సిబ్బంది ద్వారా వాకబు చేస్తున్నామని అన్నారు. మండలంలో అర్ధరాత్రి సైతం గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా తలుపు తట్టినా, ఏదైన అరాచక పనులు చేపట్టినా ఎస్పి ఆదేశాల మేరకు కఠినమైన నిర్ణయాలు తీసుకొని నిందితులను పట్టుకొనేందుకు సాయశక్తుల కృషి చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా ప్రజలు కూడ తమవంతు సహకారాన్ని ప్రజలు పోలీసులకు అందజేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవూఫ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.